పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 43 | గురువారం 14-5-2026 | పేజీలు 12 | వెల 5/-

# రాష్ట్రవ్యాప్తంగా మెగా గ్రోత్ కారిడార్లు

## ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌లకు ఔటర్ రింగురోడ్లు

**నల్లగొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్**

**ఆదిలాబాద్, బాసర, కడెం మధ్య టూరిజం కారిడార్**

**మహబూబ్‌నగర్, భూత్పూర్, జడ్చర్ల కేంద్రంగా ఒకటి, సుజాతనగర్, కొత్తగూడెం, పాల్వంచకు మరొకటి..**

**వచ్చే 25 ఏళ్లకు సరిపోయేలా వీటిని డిజైన్ చేయాలి**

**ఇంధన ఖర్చు తగ్గింపులో భాగంగా ఈవీలనే వాడాలి**

**మున్సిపాలిటీల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు: సీఎం రేవంత్**

**హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విస్తరణ**

**600 మందితో అమెరికా వెలుపల తొలి కేంద్రం**

**ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ ఏర్పాటు**

**సీఎం రేవంత్‌తో భేటీలో ఉబర్ సీఈవో ఖోస్రోషాహి**



**హైదరాబాద్, మే 13 మీడియా టుడే**
రాష్ట్ర వ్యాప్తంగా మెగా గ్రోత్ కారిడార్లు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వచ్చే 25 ఏళ్లకు సరిపడేలా వీటిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. హైదరాబాద్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో మెగా గ్రోత్ కారిడార్లపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ ఖమ్మం, వరంగల్, కరీంనగర్ నగరాల చుట్టూ ఔటర్ రింగు రోడ్ల (ఓఆర్ఆర్)ను ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) నిర్మించాలని ఆదేశించారు. ఈ కారిడార్ భవిష్యత్‌లో తెలంగాణకు చాలా కీలకమని సీఎం పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంతాల్లో రోడ్లను నిర్మించాలని సూచించారు. అలాగే, సుజాతనగర్, కొత్తగూడెం, పాల్వంచను కలుపుతూ ఒక కారిడార్, మహబూబ్‌నగర్, భూత్పూర్, జడ్చర్లను కలుపుతూ మరొక కారిడార్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వీటితోపాటు నల్లగొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్, ఆదిలాబాద్, నాగోబా, బాసర, కడెం ప్రాజెక్టును కలుపుతూ టూరిజం కారిడార్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు కానుందని, వరంగల్‌లోని మామునూరులో ఎయిర్‌పోర్టు నిర్మించనున్నామని.. వీటిని దృష్టిలో ఉంచుకుని రోడ్ల నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణంలో సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు. నగరాలే కేంద్రంగా అభివృద్ధి ప్రణాళికలు ఉండాలని సూచించారు.

పట్టణాలు, నగరాల్లో రేడియేషన్ ప్రభావాన్ని తగ్గించడానికి మల్టీ యుటిలిటీ టవర్స్ ఏర్పాటు చేయాలని, ఇందుకోసం ప్రతీచోట స్మార్ట్ పోల్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. సీవరేజ్ అండ్ వేస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ బోర్డు నుంచి శుద్ధి చేసిన నీటినే భవన నిర్మాణాల్లో ఉపయోగించేలా నిబంధన పెట్టాలని ఆదేశించారు. పెద్ద మునిసిపాలిటీల సమీపంలో రేడియల్ రోడ్లు ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వీటిని ఆయా నగరాలు, పట్టణాల జనాభాకు తగినట్టు డిజైన్ చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వినియోగంపై సాంకేతిక నిపుణుల సలహా తీసుకోవాలన్నారు. ఇంధన ఖర్చు తగ్గింపు చర్యల్లో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టాలని, లీజుకు తీసుకునేవి కూడా ఈవీలే ఉండాలని సీఎం ఆదేశించారు. మునిసిపాలిటీల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు. కృష్ణా పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జోగులాంబ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. సింగరేణి పరిధిలో ఉన్న అన్ని మునిసిపాలిటీలను ఒక యూనిట్‌గా తీసుకుని, సీఎ?సఆర్ నిధులను ఖర్చు చేయాలన్నారు. తెలంగాణ లోకాయుక్త జస్టిస్ రాజశేఖరరెడ్డి బుధవారం సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే ఇంజనీరింగ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఈఈపీసీ) రీజినల్ చైర్మన్ రామన్ రఘు, రీజినల్ డైరక్టర్ జె.వి. రాజగోపాలరావు, సైనిక్ సంక్షేమ శాఖ డైరక్టర్ బ్రిగేడియర్ ఎన్.ఆర్ బాబు కూడా సీఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# వరికి మరో రూ.72

**క్వింటాల్‌కు సాధారణ రకానికి రూ.2,441, ఏ గ్రేడ్‌కు 2,461**

**పంటలకు మద్దతు ధర పెంచుతూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం**

**అత్యధికంగా పొద్దుతిరుగుడుకు రూ.622 పెంపు**



**న్యూఢిల్లీ, మే 13 మీడియా టుడే**
అన్నదాతలకు ఊరటనిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. 2026–27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరలను (ఎమ్మెస్పీ) పెంచేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని మంత్రి వర్గం ఆమోదముద్ర వేసింది. రైతులకు పెట్టుబడిపై కనీసం 50% లాభం చేకూర్చాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించింది. వరికి మద్దతు ధరను రూ.72 పెంచారు. దీనితో సాధారణ రకం మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2,441కి చేరింది. అత్యధికంగా పొద్దుతిరుగుడు గింజలకు క్వింటాల్ రూ.622 మేర ధర పెంచారు. ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ ఉప సంఘం (సీసీఈఏ)లో తీసుకున్న నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2014–2026 మధ్య వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని చెప్పారు. రైతుల నుంచి వరి ధాన్యం సేకరణ, చెల్లింపులు భారీగా పెరిగాయన్నారు. 2004–14 మధ్య వరి రైతులకు రూ. 4.44 లక్షల కోట్లు చెల్లించగా.. 2014–26 మధ్య ఈ మొత్తం రూ.16.08 లక్షల కోట్లకు చేరిందని వివరించారు. తాజా ధరల పెరుగుదలతో.. పెసర సాగు చేసే రైతులకు అత్యధికంగా 61 శాతం లాభం వచ్చే అవకాశం ఉందన్నారు. తర్వాత మొక్కజొన్న, సజ్జ రైతులకు 56శాతం, కంది రైతులకు 54 శాతం మేర లాభం చేకూరుతుందన్నారు. నూనెగింజలు, పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించే ఉద్దేశంతో ఆ పంటలకు మద్దతు ధర పెంచామన్నారు. ఇక రూ.20,667 కోట్లతో గుజరాత్‌లో సర్ఖేజ్–ధొలేరా సెమీ హైస్పీడ్ రైల్వేట్రాక్ నిర్మాణానికి, నాగ్‌పూర్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆధునీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపినట్టు వెల్లడించారు.

# జూలైలో సీపీ గేట్‌పరీక్షలు



**కేయూ క్యాంపస్ మే 13**
తెలంగాణ స్టేట్ కామన్ పోస్టు గ్రాడ్యుయేషన్ ఎంట్రెన్స్ టెస్ట్–26 (టీజీ సీపీ గేట్) షెడ్యూల్ విడుదలైంది. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఉన్నత విద్యామండలి అధికారులు, వీసీలు, కన్వీనర్‌తో జరిగిన సమావేశంలో సీపీ గేట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ నెల 15 నుంచి జూన్ 10 వరకు అపరాధ రుసుము లేకుండా దరఖాస్తులు స్వీకరించనున్నారు. జూన్ 16 నుంచి 19 వరకు దరఖాస్తుల తప్పులను సవరించుకునే అవకాశం కల్పించారు. జూలై మొదటి వారంలో పరీక్షలు నిర్వహిస్తామని కన్వీనర్ కె.రాజేందర్ తెలిపారు.

# విచారణకు రాని భగీరథ్




**హైదరాబాద్ మే 13 మీడియా టుడే**
పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్.. బుధవారం పోలీసు విచారణకు గైర్హాజరయ్యాడు. పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు భగీరథ్‌ను తీసుకురావాలంటూ మంగళవారం అతని మేనమామకు పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే తనకు రెండు రోజులు సమయం కావాలంటూ భగీరథ్.. పేట్ బషీరాబాద్ పోలీసులకు ఈ–మెయిల్ చేశాడు. తనపై వచ్చిన ఆరోపణలు తప్పు అని నిరూపించుకునే ఆధారాలతో 15న విచారణకు హాజరవుతానని పేర్కొన్నాడు. అయితే ఈ–మెయిల్‌ను తాము పరిగణనలోకి తీసుకోబోమని కేసు పర్యవేక్షణాధికారిగా వ్యవహరిస్తున్న డీసీపీ రితిరాజ్ తెలిపారు. భగీరథ్‌ను పట్టుకోవడానికి ఐదు పోలీస్ బృందాలను రంగంలోకి దింపామన్నారు. రెండు బృందాలు ఢిల్లీలో, రెండు హైదరాబాద్‌లో, ఒక బృందం కరీంనగర్‌లో గాలిస్తున్నాయని ఏసీపీ శంకర్‌రెడ్డి వెల్లడించారు. కాగా, భగీరథ్ విచారణకు రాకపోవడాన్ని పోలీసు శాఖ తీవ్రంగా పరిగణిస్తోంది. అదే సమయంలో రెండు రోజుల సమయం కోరుతూ తమకు చేసిన ఈ–మెయిల్‌ను సోషల్‌మీడియాలో భగీరథ్ ప్రచారం చేసుకోవడాన్ని పోలీసులు తప్పుడుతున్నారు. మరోవైపు బాధిత బాలిక వయసు విషయంలో తమకు అనుమానాలు ఉన్నాయని భగీరథ్ న్యాయవాది పంపిన నోటీసుకు జవాబిచ్చేందుకు పోలీసులు సన్నద్ధమయ్యారు.

**బాలికకు రెండు బర్త్ సర్టిఫికెట్లు**
బాధిత బాలిక వయసుకు సంబంధించి కుటుంబసభ్యులు రెండు బర్త్ సర్టిఫికెట్లను చూపిస్తున్నారని, ఆధార్ కార్డులు రెండు వేర్వేరు పేర్లతో ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. ఇలా రెండు ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందనే విషయాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం బాలిక జన్మించిన హైదరాబాద్‌లోని ఆస్పత్రికి లేఖ రాశారు. దీంతోపాటు తనపై లైంగికదాడి యత్నం జరిగిందని బాధితురాలు పేర్కొన్న మూడు ప్రదేశాల్లో రెండు చోట్ల గురువారం సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేపడుతామని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. మైనర్ బాలికకు సంబంధించిన పోక్సో కేసులో మీడియా ట్రయల్స్ నిర్వహించడం దర్యాప్తును సంక్లిష్టం చేస్తుందన్నారు. నిష్పక్షపాతంగా ఆధారాలు సేకరిస్తున్నామని, హైకోర్టులో కౌంటర్ దాఖలు చేస్తున్నామని తెలిపారు. బాధిత బాలిక వాంగ్మూలం ఆధారంగా ఇప్పటికే కొన్ని సెక్షన్లను అదనంగా జోడించామని, దర్యాప్తులో మరికొన్ని సెక్షన్లు జోడించే అవకాశాలను తోసిపుచ్చలేమని అంటున్నారు. కాగా, ఈ కేసులో మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ భగీరథ్ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం విచారణ జరగనుంది.

# అద్భుతంగా అమరావతి

**20 ఏళ్లలో ప్రపంచంలోనే మేటి నగరం అవుతుంది: చంద్రబాబు**

**రాజధాని ప్రాంతంలో కిమ్స్ 'బైసర్'కు శంకుస్థాపన**



**గుంటూరు, మే 13 మీడియా టుడే**
'వచ్చే ఇరవై ఏళ్లలో రాజధాని అమరావతి ప్రపంచంలోనే మేటి నగరంగా నిలుస్తుంది. పెట్టుబడులు, పారిశ్రామికవేత్తల రాకతో అద్భుత నగరంగా ఫ్యూచర్ సిటీ అవతరిస్తుంది. భవిష్యత్తులో హైదరాబాద్‌ను మించిన మెరుగైన హైదరాబాద్ ప్లస్ సిటీగా సిద్ధమవుతుంది' అని సీఎం చంద్రబాబు చెప్పారు. రాజధాని అమరావతి పరిధిలోని నిడమర్రులో బుధవారం బొల్లినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్కిల్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (బైసర్), మెడికల్ కాలేజీ, కార్పొరేట్ ఆస్పత్రి శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం సభలో ప్రసంగించారు. ప్రపంచంలో ఐదు చోట్ల మాత్రమే ఉన్న క్వాంటమ్ కంప్యూటర్ ఇప్పుడు అమరావతికి వస్తోందన్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లపాటు రాష్ట్రంలో విధ్వంసం జరిగిందన్నారు. అలాంటి అరాచక పాలన తన జీవితంలో చూడలేదని చెప్పారు. తాను యువత భవిష్యత్ మాత్రమే చూస్తానని, వారికి ఉద్యోగాలు ఇవ్వాలనేది తన ఆలోచన అని పేర్కొన్నారు. సభలో ఆయన ఇంకా ఏమన్నారంటే.. 'రాజధాని అభివృద్ధి పారిశ్రామిక వేత్తల రాకతోనే సాధ్యం. వారిని ప్రోత్సహించేందుకు పరిశ్రమలకు, సంస్థల ఏర్పాటుకు అనుమతులన్నీ ఆటోపైలట్ మోడ్‌లో ఇచ్చే బాధ్యత మాది. నిర్మాణాలు పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత పారిశ్రామికవేత్తలది. టెక్నాలజీ, ఏఐ ఆధారిత వైద్యరంగానిదే భవిష్యత్తు. రాబోయే రోజుల్లో దానికి మంచి అవకాశం ఉంది. ఆ అవకాశం బైసర్ ద్వారా రాష్ట్ర యువతకు వచ్చింది. వచ్చే ఏడాది ఇదే రోజునాటికి బైసర్ ప్రారంభం కావాలి. 2027లో ఇదే రోజున అమరావతిలో కిమ్స్ ఆస్పత్రి ప్రారంభం కావాలి. 2028 ఆగస్టు 15నాటికి గూగుల్ డేటా సెంటర్, 2028 డిసెంబరు లోపల ఆర్సెల్లార్ మిట్టల్ ఫేజ్ 1 పూర్తి చేయాలని ఆ సంస్థలకు కూడా చెప్పాం. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ 23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆ ప్రాజెక్టులు పూర్తయితే 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఇప్పుడు అమరావతిలో ఏర్పాటవుతున్న బైసర్ ద్వారా మరో లక్ష మందికి ఉపాధి లభిస్తుంది. అది బోనస్ అవుతుంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వైద్యులతో పాటు నర్సులు, పారామెడికల్ సిబ్బంది, టెక్నీషియన్ల అవసరం చాలా ఉంది. డాక్టర్లు కూడా ఏఐ నేర్చుకోవాలి. మ్యాన్‌పవర్ లేక జపాన్, జర్మనీ లాంటి దేశాలు మనవైపు చూస్తున్నాయి. ఏ దేశంలో డిమాండ్ ఉంటే ఆ దేశాలకు వెళ్లి పనిచేసేలా మన యువత విదేశీ భాషలు నేర్చుకోవాలి.

# చైనాలో ట్రంప్..

**3 రోజుల పర్యటనను ప్రారంభించిన అమెరికా అధ్యక్షుడు**

**ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం.. నేడు, రేపు జిన్‌పింగ్‌తో చర్చలు**



**బీజింగ్, మే 13: మీడియా టుడే**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం చైనా పర్యటనను ప్రారంభించారు. బీజింగ్ విమానాశ్రయంలో దిగిన ఆయనకు చైనా ఉపాధ్యక్షుడు హన్ జెంగ్ స్వయంగా స్వాగతం పలికారు. తద్వారా ట్రంప్ పర్యటనకు ఎంత ప్రాధాన్యం ఇస్తుందో చైనా తెలియజేసినట్లయిందని విశ్లేషకులు భావిస్తున్నారు. సాధారణంగా చైనాకు పుతిన్ సహా విదేశీ నేతలు ఎవరు వచ్చినా ఎయిర్‌పోర్టులో ఆయా రాష్ట్రాల ఉన్నతస్థాయి ప్రతినిధులే స్వాగతం పలుకుతుంటారు. ట్రంప్ విషయంలో చైనా ఈ సంప్రదాయాన్ని పక్కన పెట్టటం విశేషం. విమానాశ్రయంలో ట్రంప్‌నకు చైనా సైనిక దళం గౌరవ వందనం సమర్పించింది.. ట్రంప్ వెంట ఆయన కుమారుడు ఎరిక్, కోడలు లారా, టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ తదితర వ్యాపారవేత్తలున్నారు. గురు, శుక్రవారాల్లో ట్రంప్, చైనా అధినేత జిన్‌పింగ్ పలు అంశాలపై చర్చలు జరపనున్నారు. దీనిపై ట్రంప్ సోషల్ మీడియాలో ఓ పోస్టు కూడా పెట్టారు. 'చైనా ద్వారాలు తెరవాలని, తద్వారా ఈ తెలివైన వ్యక్తులు (అమెరికా వ్యాపారవేత్తలు) మీతో కలిసి పని చేసి చైనాను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తారని అసాధారణ నాయకుడైన ప్రెసిడెంట్ జిన్‌పింగ్‌కు విజ్ఞప్తి చేస్తా' అని పేర్కొన్నారు. కాగా.. వాణిజ్యం, సుంకాలు, ఏఐ, టెక్నాలజీ, తైవాన్, ఇరాన్, పశ్చిమాసియా సంక్షోభం తదితర అంశాలపై ఇరు దేశాలు చర్చలు జరపనున్నాయి. కాగా, ట్రంప్ 2017లో తన తొలి దఫా పాలనలో చైనాలో పర్యటించారు. మళ్లీ ఆ దేశానికి రావటం 9 ఏళ్లలో ఇదే తొలిసారి.

## ఇంచర్ల ఎర్రి గట్టమ్మ వద్ద జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులను

# పరిశీలించిన కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**పనుల నాణ్యతలో రాజీ పడకూడదు- నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశం**



**ములుగుజిల్లా(వెంకటాపూర్)మే13( మీడియాటుడే)**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఇంచర్ల గ్రామ శివారులోని ఎర్రి గట్టమ్మ దేవాలయం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులను ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భవన నిర్మాణ పురోగతిని పర్యవేక్షించిన కలెక్టర్, పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని అధికారులను, కాంట్రాక్టర్‌ను స్పష్టం చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి సంబంధించిన బ్లూప్రింట్ మ్యాప్‌లను ఆయన నిశితంగా పరిశీలించి, ఇంజనీరింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. పనుల వేగాన్ని మరింత పెంచాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ మహిళా సంఘాల బలోపేతానికి, వారి వివిధ రకాల కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి ఈ జిల్లా సమాఖ్య భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అందువల్ల నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తి చేసి భవనాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భవన సముదాయంలో అవసరమైన మౌలిక వసతులు, విద్యుద్దీకరణ, తాగునీటి సరఫరా మరియు అంతర్గత రహదారుల ఏర్పాటుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (ఱ=ఱూ) అధికారులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జంగాలపల్లి ఐకేపీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

**ములుగు జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు**

**ములుగుజిల్లా జంగాలపల్లి మే13(మీడియా టుడే)**

బుధవారం ములుగు మండలం జంగాలపల్లి గ్రామంలోని వెన్నెల ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐ.ఏ.ఎస్. ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రంలో రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ఉన్న ధాన్యం మాయిశ్చర్ (తేమ కొలిచే) మిషన్ పనితీరును, తూర్పార బట్టే యంత్రాలను (ప్యాడీ క్లీనర్లు), గన్నీ బ్యాగుల లభ్యతను మరియు కొనుగోలు రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు: ఇటీవల ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశం ఆదేశాల మేరకు జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు తెచ్చిన ధాన్యానికి తూకం వేయడంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని, గిట్టుబాటు ధర లభించేలా పారదర్శకంగా కొనుగోళ్లు జరపాలని సూచించారు. వర్షాల వల్ల ధాన్యం



తడవకుండా ముందస్తుగా తగినన్ని తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని కేంద్రం నిర్వాహ కులకు స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వ తనిఖీ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ అధికారి షా ఫైజల్ హుస్సేన్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ) అధికారి చంద్రశేఖర్, స్థానిక రెవెన్యూ సిబ్బంది, ఐకేపీ ప్రతినిధులు మరియు సంబంధిత ప్రభుత్వ అధికారులు పాల్గొన్నార ు. మీకు ములుగు జిల్లాకు సంబంధించిన ఇతర ప్రభుత్వ నోటిఫికేషన్లు లేదా ధాన్యం రవాణా నిబంధనల వివరాలు కావాలా? బాపట్ల జిల్లా, చెరుకుపల్లి మండలం, నడింపల్లి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి, పలువురు రైతులకు ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చూడాలి అని తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు తోడ్పాటును అందించాలి

**నాణ్యమైన విద్య ప్రమాణాలకు చిరునామగా ప్రభుత్వ పాఠశాలలు**

**అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిరంతరాయంగా శ్రమిస్తూ లక్ష్యాలను పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా బ్యూరో మే13(మీడియా టుడే)**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు తోడ్పాటును అందించాలని, నాణ్యమైన విద్య ప్రమాణాలకు చిరునామగా ప్రభుత్వ పాఠశాలలు నిలుస్తున్నాయని, అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిరంతరాయంగా కృషి చేస్తూ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రత్యేక విద్య వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాఠశాల విద్యా కార్యక్రమాల పై విద్యాశాఖ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఒక్క రోజు శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర గేయాలపన తో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలని, విద్య ప్రమాణాలు పెంపొందించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గూర్చి గ్రామాలలో, మున్సిపాలిటీ పరిధిలో విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తూ పాఠశాలలో 100 శాతం విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చూడాలన్నారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్ర వ్యాప్తంగా ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి అన్ని జిల్లాలకు ఆదర్శంగా నిలవడం గర్వకారణంగా ఉందని తెలిపారు. సమాజ నిర్మాణం లో బలమైన పునాది వేయడానికి పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తాయని, రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన బోధన, మెరుగైన మౌలిక వసతులు, డిజిటల్ లెర్నింగ్, విద్యార్థుల సంక్షేమం, సమాజ భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి పలు చారిత్రాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలకు సహాయ సహకారాలు అందించడం ద్వారా విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని, ప్రభుత్వ విద్యపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం పెరుగుతుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, బడిబాట కార్యక్రమం, డిజిటల్ మౌలిక వసతులు, డిజిటల్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత అభ్యాస కార్యక్రమాలు, ప్రత్యేక యంగ్ ఇండియా ఇన్స్టిట్యూషన్స్ ఆఫ్ ఎక్సెలెన్స్ పాఠశాలలు, మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకం, ప్రీ ప్రైమరీ విద్యా విస్తరణ, బాలికల విద్యను బలోపేతం చేయడానికి కేజీబీవీ పాఠశాలలు, పాఠశాలల నిర్వహణలో పారదర్శకత బాధ్యత వ్యవస్థ నిర్మించడానికి ఎఫ్ ఆర్ ఎస్ సిస్టం వంటి పలు అభ్యర్థి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో భాగంగా లైబ్రరీల ఏర్పాటుపై దృష్టి సారించాలని దీనిద్వారా స్థానిక ప్రజలకు అనేక ప్రయోజనాలు చేకూరతాయని సూచించారు. గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న పనులపై పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ దృష్టి సారించాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వేలు, నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో తెలుసుకుంటూ పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేయడానికి మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. స్థానిక కౌన్సిలర్లు ప్రభుత్వ పాఠశాలలను తరచు పర్యవేక్షిస్తూ పాఠశాలల నిర్వహణ ఉపాధ్యాయుల బోధన పద్ధతులపై దృష్టి పెట్టాలని, విద్యార్థి సంఖ్య పెంపొందించడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల క్రమశిక్షణతో ములుగు జిల్లా పదవ తరగతి పరీక్ష ఫలితాలలోరాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని సాధించిందన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య, ఉచిత యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ మధ్యాహ్నం భోజనం కూడా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ ఆసియా షాహిన్, జిల్లా అధికారులు, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో 1వ తరగతి ప్రవేశాలు

**ములుగు జిల్లా ఏస్సి విద్యార్థులకు సువర్ణ అవకాశం**

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీ కే. కొమరయ్య**



**ములుగు జిల్లా మే13(మీడియా టుడే)**

బేగంపేటలోని ప్రతిష్టాత్మక హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (ూూా)లో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను 1వ తరగతిలో ప్రవేశాల కొరకు ములుగు జిల్లా నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీ కే. కొమరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశం కేవలం ములుగు జిల్లాకు చెందిన ఎస్సీ (ూజ) సామాజిక వర్గ బాలబాలికలకు మాత్రమే వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా నుండి ఒక విద్యార్థిని (01) మాత్రమే లాటరీ పద్ధతి ద్వారా ఈ సీటుకు ఎంపిక చేయడం జరుగుతుంది. దరఖాస్తు షెడ్యూల్ మరియు లభించు స్థలం: దరఖాస్తుల పంపిణీ ప్రారంభం: 14.05.2026 నుండి (ఉదయం 10:30 నుండి సాయంత్రం 05:00 గంటల వరకు). దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 29.05.2026 (సాయంత్రం 05:00 గంటల వరకు). లాటరీ డ్రా నిర్వహణ తేదీ: 01.06.2026. దరఖాస్తులు లభించు స్థలం: జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, ములుగు. అర్హతలు మరియు నిబంధనలు: వయోపరిమితి: విద్యార్థులు 01.06.2019 నుండి 31.05.2020 మధ్య జన్మించి ఉండాలి. ఆదాయ పరిమితి: తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000/-, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,00,000/- మించకూడదు. జతపరచాల్సిన పత్రాలు: మీసేవా (మీసేవ ) ద్వారా పొందిన జనన ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, మరియు నివాస ధృవీకరణ పత్రాలను దరఖాస్తుతో పాటు జతపరచాలి. వీటితో పాటు రేషన్ కార్డు, విద్యార్థి మరియు తల్లిదండ్రుల ఆధార్ కార్డుల నకళ్లు (జిరాక్స్), విద్యార్థి ప్రస్తుత పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో మరియు తల్లిదండ్రుల యాక్టివ్ మొబైల్ నంబర్లను అందించాల్సి ఉంటుంది. అర్హత మరియు ఆసక్తి గల ఎస్సీ విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గడువు ముగిసేలోగా పూర్తి చేసిన దరఖాస్తులను ములుగులోని కార్యాలయంలో సమర్పించాలని జిల్లా అధికారి శ్రీ కే. కొమరయ్య కోరారు

## కన్నాయిగూడెంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**ములుగు జిల్లా (కన్నాయిగూడెం) మే13( మీడియా టుడే)**

ఈ నెల 15న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం కన్నాయిగూడెం మండల కేంద్రంలో స్థానిక జర్నలిస్టులతో జిల్లా కమిటీ నాయకులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహాసభలకు సంబంధించిన గోడపత్రికను (పోస్టర్) జర్నలిస్టుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల సాధన, వృత్తిపరమైన సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కన్నాయిగూడెం మండలంలోని జర్నలిస్ట్ మిత్రులందరూ ఉత్సాహంగా తరలివచ్చి, ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టుల ఐక్యతను చాటేందుకు ఈ సభలు ఒక వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ప్రతినిధులతో పాటు కన్నాయిగూడెం మండల జర్నలిస్టులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కనీస హెచ్చరికలు లేవు

**రాళ్లవాగు మృత్యుదారిపై బోర్డులు పెట్టని - అధికారులు**

**ములుగు(బండారుపల్లి)మే 13(మీడియా టుడే)**




రాళ్ళ వాగు వంతెన సమీపంలోని ప్రమాదకరమైన మట్టి రోడ్డు వద్ద అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. అక్కడ అంత పెద్ద గుంతలు, బురద రోడ్డు ఉన్నప్పటికీ, వాహనదారులను అప్రమత్తం చేసేందుకు ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు (కాషన్ బోర్డ్స్ ) లేదా రేడియం సూచికలు ఏర్పాటు చేయలేదు. హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల జరుగుతున్న ఘోరాలు రాత్రి వేళల్లో అంధకారం ఈ ప్రాంతంలో వీధి దీపాలు లేవు, దానికి తోడు ప్రమాద సూచికలు లేకపోవడంతో రాత్రి పూట వచ్చే వాహనదారులకు రోడ్డు అస్సలు కనిపించడం లేదు. కొత్త ప్రయాణికులకు ఉచ్చు ఈ రూట్‌లో కొత్తగా ప్రయాణించే వారు వంతెన దాటగానే అకస్మాత్తుగా వచ్చే మట్టి, బురద రోడ్డును గమనించలేక స్పీడ్‌గా వచ్చి కిందపడిపోతున్నారు. మలుపుల వద్ద గుడ్డి ప్రయాణం వంతెన మలుపు వద్ద కనీసం 'వేగాన్ని తగ్గించండి' (స్పీడ్ బ్రేకర్ /గో స్లో ) అనే బోర్డు కూడా లేకపోవడం వల్ల వాహనాలు ఒకదానికొకటి ఢీకొనే ప్రమాదం ఉంది. ప్రజా డిమాండ్ సాధారణంగా ఎక్కడైనా రోడ్డు పనులు జరుగుతున్నప్పుడు లేదా రోడ్డు దెబ్బతిన్నప్పుడు మైళ్ల దూరం నుంచే హెచ్చరిక బోర్డులు పెట్టడం నిబంధన. కానీ ఇక్కడ అధికారులు ఆ నిబంధనలను పూర్తిగా గాలికొదిలేశారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ (=ఱదీ) మరియు పోలీస్ శాఖ అధికారులు స్పందించి, వెంటనే ఇక్కడ రేడియం ప్రమాద సూచికలు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని, లేదంటే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

# ముదిరాజుల హక్కులు,గౌరవం,సామాజిక న్యాయం కోసంప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులా

**BRS పార్టీ నాయకుడు బండ ప్రకాష్ గారు మీకు ఇది న్యాయమా**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 13:**

ముదిరాజుల హక్కులు,గౌరవం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ముదిరాజ్ బిడ్డ డాక్టర్. వై. శివ ముదిరాజ్ పైఅక్రమ కేసులు నమోదు చేయించడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. ఈ పోరాటానికి ప్రధాన కారణాలు: 1. బిఆర్ఎస్ పార్టీ 2018 లో తెలంగాణలో ఉన్న 50 లక్షల మంది ముదిరాజ్ బిడ్డల ఆత్మగౌరవం కోసం,అభివృద్ధి కోసం కోకాపేట లో కేటాయించిన 5 ఎకరాల భూమిని,5 కోట్ల రూపాయలను ఇస్తే ఇప్పటి వరకు అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు. అంతే కాకుండా, బండ ప్రకాష్ 2018-2021 వరకు పార్లమెంట్ సభ్యులుగా ఉన్న సమయంలో కోటి రూపాయలను మంజూరు చేశారు. (సబ్జెక్ట్ కరెక్షన్) కానీ, నేటికి కూడా నిర్మాణం చేపట్టకపోవడమే కాకుండా, యావత్ ముదిరాజులకు కేటాయించినా భూమిని, ప్రభుత్వ భూమిని "ముదిరాజ్ డెవలప్ మెంట్ ట్రస్టు" గా ఏర్పాటు చేసుకున్నారు. అందులో కేవలం ముగ్గురు సభ్యులు మాత్రమే ఉన్నారు. ఈ భూమిని యావత్ ముదిరాజ్ సమాజానికి అంకితం చెయ్యాలని మేము పోరాటం చేస్తే,మాపైన అక్రమ కేసులు పెట్టడం దేనికి సంకేతం? 2. దీ=ూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిషన్ కాకతీయ పేరుతో చెరువులను అభివృద్ధి చేశారు. ఆ తర్వాత, మత్స్యకారుల కోసం ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారు. కానీ ఇందులో టెండర్ల పేరుతో నకిలీ చేపలు వదలడం,కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం, మత్స్యకారులను సొసైటీలు, సభ్యత్వాల పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేయడం జరిగింది. అందుకు సంబంధించిన ఆధారాలు సైతం మా దగ్గర ఉన్నాయి. ఇలాంటి అవినీతిని అరికట్టడానికి మేము పోరాటం చేస్తున్నాం. కానీ మాపైన అక్రమ కేసులు పెట్టడం న్యాయమేనా? 3. ముదిరాజులకు న్యాయ బద్ధంగా రావాల్సిన దీజ=ూ రిజర్వేషన్ అమలు చేయాలని పోరాటం చేస్తున్న మాపైన, అక్రమ కేసులు పెట్టడం ధర్మమా? బిఆర్ఎస్ పార్టీ ,కేటీఆర్ ,కేటీఆర్ న్యూస్,హరీష్ రావు ,బిఆర్ఎస్ టెక్నికల్ సెల్, మీ పార్టీకి చెందిన నాయకుడు ప్రశ్నించే ముదిరాజ్ బిడ్డలపై అక్రమ పెట్టడం ఎంత వరకు సమంజసం? ముదిరాజ్ కులం పేరుతో రాజకీయం చేసి, ముదిరాజ్ కులం పేరుతో సంపాదించుకుని, ముదిరాజ్ కులం పేరుతో పదవులు అనుభవించి, ముదిరాజ్ బిడ్డలపైన అక్రమ కేసులు పెట్టడం న్యాయమా? డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. బండ ప్రకాష్ అధికారాన్ని అడ్డం పెట్టుకుని అవినీతి, అక్రమాలు, అన్యాయాలను ప్రశ్నించినందుకు దాడులు,దౌర్జన్యాలు, బెదిరింపులు,అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ప్రశ్నించే గొంతులను అణచివేయడం కాదు...ప్రజల సమస్యలకు సమాధానం చెప్పడం పాలకుల బాధ్యత. ముదిరాజ్ సమాజ హక్కుల కోసం,విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం పోరాడుతున్న ప్రతి ఒక్కరికీ సంఘీభావం.

# వృద్ధాశ్రమానికి మంచాలు, గృహోపకరణాల అందజేత

**నవ లిమిటెడ్ సిఎస్ఆర్ కార్యక్రమాలను**

**అభినందించిన సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ.**




**పాల్వంచ,మే 12( మీడియా టుడే):**
నవ లిమిటెడ్ పాల్వంచ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా భద్రాచలంలోని మానవసేవ వలంటరీ ఆర్గనైజేషన్ (సరోజ వృద్ధాశ్రమం) కు వంట సామాగ్రి, పరుపులు, మంచములు, గృహోపకరణాలు, దోమతెరలు, దుప్పట్లు, కండువాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మానవసేవ వలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు సరోజ మాట్లాడుతూ, వృద్ధాశ్రమంలో వృద్ధుల అవసరాలను నవ లిమిటెడ్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి అవసరమైన సామగ్రిని అందజేయడం అభినందనీయమన్నారు. వృద్ధులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం ద్వారా వారికి ఎంతో ఊరట లభిస్తుందని తెలిపారు. డీజీఎం (ఫైనాన్స్) ఎన్. సత్యనారాయణ మాట్లాడుతూ, నవ లిమిటెడ్ సంస్థ గత 46 సంవత్సరాలుగా ఆరోగ్యం, విద్య, జీవనోపాధి రంగాల్లో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్య అతిథి సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మాట్లాడుతూ, మానవతా దృక్పథంతో వృద్ధాశ్రమానికి అవసరమైన వస్తువులు అందజేయడం ద్వారా నవ లిమిటెడ్ సంస్థ సమాజపట్ల ఉన్న బాధ్యతను చాటుకుందని కొనియాడారు. వృద్ధుల సంక్షేమానికి ప్రతి సంస్థ ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సిఎస్ఆర్ సి. హెచ్ శ్రీనివాస్ రావు, శ్రావణ్, సాయి, సిఎస్ఆర్ సిబ్బంది, వృద్ధాశ్రమ వృద్ధులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు సామాజిక శక్తుల ఐక్యతే దోపిడి విముక్తికి మార్గం

**మోడీ విధానాలు దేశానికి అత్యంత ప్రమాదకరం**

**ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్**

**నర్సంపేటలో ఎంసీపీఐ(యు) భారీ ప్రదర్శన - బహిరంగ సభ**

**ఆకట్టుకున్న కళారూపాలు, పాటలు**




**వరంగల్ జిల్లా బ్యూరో మే 13,మీడియా టుడే.**
దేశంలో పెరిగిపోతున్న దోపిడీ అసమానతలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు సామాజిక శక్తుల ఐక్యతే ప్రత్యామ్నాయమని ఎం సి పి ఐ (యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ పోలిట్ బ్యూరో సభ్యులు కుల్దీప్ సింగ్ అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, ఎం సి పి ఐ (యు) వ్యవస్థాపకులు, అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా నర్సంపేటలోని నెక్కొండ రోడ్డు సర్కిల్ నుంచి సిటిజన్ క్లబ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీ ముందు కోలాటాలు డప్పు బృందం కళాకారుల ఆటపాటలు ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మద్ది కాయల అశోక్ ఓంకార్, కుల్దీప్ సింగ్ మాట్లాడుతూ దేశంలో మోడీ అనుసరిస్తున్న విధానాలు ప్రజలను ప్రమాదంలోకి నెట్టివేస్తున్నాయని ఈ క్రమంలో మత వైరుధ్యాలు నియంతృత్వాన్ని పెంచి పోషిస్తున్నారని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మత సామరస్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పాలకుల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు సామాజిక శక్తులు ఐక్యంగా ఉద్యమిస్తే తప్ప ప్రత్యామ్నాయం లేదన్నారు. ఆ దిశలో వర్గ సామాజిక పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అరుణోదయ విమలక్క, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపెల్లి శ్రీనివాసరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య, న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, ఎస్ యు సి ఐ రాష్ట్ర నాయకులు గంగాధర్ లు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ పీడిత ప్రజల పక్షాన పోరాడిన యోధుడని చట్టసభలకు వన్నె తెచ్చాడని రాజకీయ విలువలకు ఆదర్శాలకు త్యాగాలకు నిలువుటద్దంగా నిలిచాడని ఆయన కోరుకున్నట్లు లాల్ నీల్ ఐక్యతను పెంపొందించాలని ఆయన ఆశయ సాధనలో అంతరాలు లేని సమాజ స్థాపనకు చేయాలని పిలుపునిచ్చారు. ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాలను పాఠ్యాంశంలో చేర్చి వారి గుర్తుగా స్మారక చిహ్నాలు మ్యూజియం ఏర్పాటు చేయాలని, కామ్రేడ్ ఓంకార్ పేరుతో నర్సంపేటలోని మెడికల్ కాలేజీకి, స్టేడియంకు నర్సంపేట నుంచి వరంగల్ ప్రధాన రహదారికి నామకరణం చేయాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై కాంస్య విగ్రహాలు పెట్టించాలని విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి వనం సుధాకర్ కుంభం సుకన్య గోనె కుమారస్వామి వస్కుల మట్టయ్య వరికుప్పల వెంకన్న ఎన్ రెడ్డి హంసరెడ్డి కన్నం వెంకన్న మంద రవి ఎస్.కె నజీర్ తుకారాం నాయక్ గేయ రచయిత యోచన రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ కుసుంబా బాబురావు నర్ర ప్రతాప్ కనకం సంధ్య గుండెబోయిన చంద్రయ్య మైదం శెట్టి రమేష్ తుడుం అనిల్ కుమార్ కంచ వెంకన్న మాలోతు జబ్బర్ నాయక్ కర్రోళ్ల శ్రీనివాస్ తాండ్ర కళావతి నీల రవీందర్ కర్ర రాజిరెడ్డి గడ్డం నాగార్జున పల్లె మురళి మాస్ సావిత్రి మహమ్మద్ రాజా సాహెబ్ మాలోతు సాగర్ కొత్తకొండ రాజమౌళి మాలి బాబురావు ముక్కేర రామస్వామి కేశెట్టి సదానందం సింగతి మల్లికార్జున్ జన్ను రమేష్ వందలాదిమంది కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# నీట్-2026 పేపర్ లీకేజీపై ఏఐవైఎఫ్ ఆందోళన

**ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దగ్ధం - మోడీ ప్రభుత్వ ఘోర వైఫల్యమని ఏఐవైఎఫ్ విమర్శ**

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్**




**ఈసీఐఎల్, మే 13 (మీడియా టుడే ప్రతినిధి):**
నీట్-2026 పరీక్షలో పేపర్ లీకేజీ, భారీ అక్రమాలు వెలుగులోకి రావడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆరోపిస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ అంబేద్కర్ కూడలి వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ మే 3న నిర్వహించిన నీట్-2026 పరీక్షలో పేపర్ లీకేజీ, అవినీతి ఘటనలు బయటపడటంతో కేంద్ర ప్రభుత్వం పరీక్షను రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 22.79 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారని, ఇది కేవలం పరీక్ష నిర్వహణ వైఫల్యం మాత్రమే కాకుండా మోడీ ప్రభుత్వ పాలనా వైఫల్యానికి ప్రత్యక్ష ఉదాహరణ అని విమర్శించారు. "పారదర్శకత", "డిజిటల్ ఇండియా", "అమృత కాలం" అంటూ ప్రచారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు కనీస భద్రతతో పరీక్ష నిర్వహించలేకపోయిందని మండిపడ్డారు. 2024లో జరిగిన నీట్ పేపర్ లీక్ ఘటనపై అప్పట్లో కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇప్పుడు మరింత పెద్ద స్కాండల్ చోటుచేసుకుందని అన్నారు. పరీక్షా వ్యవస్థను కోచింగ్ మాఫియా, అవినీతి వలయం, కార్పొరేట్ ప్రయోజనాలకు కేంద్ర ప్రభుత్వం అప్పగించిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువజన సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు నిరసనలు చేపడుతున్నాయని తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని, పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో న్యాయ విచారణ జరపాలని, అవినీతికి పాల్పడిన అధికారులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పరీక్ష రద్దుతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని, పేద, మధ్యతరగతి కుటుంబాలు కోచింగ్, హాస్టల్, ప్రయాణ ఖర్చులతో ఆర్థికంగా నష్టపోయాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే ప్రభుత్వాలను చరిత్ర క్షమించదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, వికాస్, మురళి, నాయకులు రవళి, కిరణ్మయి, దీప్తి, కుమార్, నదీమ్, మురళీకృష్ణ, పరమేష్, ప్రదీప్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మణికంఠ డిమాండ్ ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లలో పుస్తకాల దందాను అరికట్టాలి

**- అధిక ధరలకు పుస్తకాలు, యూనిఫామ్స్ అమ్ముతున్న స్కూల్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టాలి**

**- వసతులు లేని ప్రైవేట్ పాఠశాలల అనుమతులు రద్దు చేయాలని డిమాండ్**

**ఉప్పల్, జూన్ 13 (మీడియా టుడే ప్రతినిధి):**
ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో అనుమతులకు విరుద్ధంగా జరుగుతున్న పుస్తకాల దందాను తక్షణమే అరికట్టాలని యూఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మణికంఠ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, ఇతర విద్యా సామగ్రి అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని ఆరోపించారు. ముందుగానే నిర్దిష్ట దుకాణాల నుంచి లేదా స్కూల్ యాజమాన్యం వద్ద నుంచే మెటీరియల్ కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. విద్యాశాఖ అధికారులు స్కూళ్లలో పుస్తకాలు, యూనిఫామ్స్ అమ్మకూడదని సర్క్యులర్లు జారీ చేసినప్పటికీ, ప్రైవేట్ విద్యాసంస్థలు వాటిని పట్టించుకోకుండా అధిక ధరలకు విక్రయాలు కొనసాగిస్తున్నాయని విమర్శించారు. కొందరు తల్లిదండ్రులు చేసేదేమీ లేక కొనుగోలు చేస్తుండగా, మరికొందరు ఆర్థిక ఇబ్బందులతో వాయిదా వేసుకుంటున్నారని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి పుస్తకాల ధరలను 20 శాతం వరకు పెంచి అమ్ముతున్నారని, నర్సరీ నుంచి పదో తరగతి వరకు కావాల్సిన పుస్తకాలను ముందుగానే ముద్రించి గోదాముల్లో నిల్వ ఉంచి వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. స్కూళ్లలో కిరాణా దుకాణాల మాదిరిగా పుస్తకాలు, యూనిఫామ్స్, టైలు, బెల్ట్లు, పెన్నులు అమ్మడం సిగ్గుచేటని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలను భయపెట్టి మొత్తం మెటీరియల్ తమ వద్దే కొనాలని ఒత్తిడి చేయడం దారుణమని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ పరిస్థితులు నెలకొన్నాయని, ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లకు అధికారులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవు తున్నాయని విమర్శించారు. అధిక ధరలకు పుస్తకాలు, యూనిఫామ్స్ విక్రయిస్తున్న పాఠశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రతి స్కూల్‌ను తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గుర్తింపు లేని పాఠశాలలను గుర్తించి వెంటనే సీజ్ చేయాలని విద్యాశాఖ అధికారులను కోరారు.



# మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**కలెక్టర్ అంకిత్ - రవాణా, గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చర్యలు**

**- కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్**







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే13(మీడియా టుడే):**
జిల్లాలో మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఇల్లందు వ్యవసాయ కమిటీ, చల్లసముద్రం, టేకులపల్లి, బోడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి కొనుగోలు, నిల్వ, లోడింగ్, రవాణా ప్రక్రియలపై సమీక్ష నిర్వహించారు. మొదటగా ఇల్లందు వ్యవసాయ కమిటీ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, నిల్వ ఉంచిన మొక్కజొన్న బ్యాగులు, గోదాముల సామర్థ్యం, హమాలీల అందుబాటు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కేంద్రంలో 54 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. గోదాముల్లో సుమారు 3 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉందని వివరించారు. లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు స్థానిక కూలీలను వినియోగిస్తున్నట్లు అధికారులు తెలియజేయగా, రోజువారీ చెల్లింపులు వెంటనే చేసి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్న కలెక్టర్, ప్రత్యామ్నాయ నిల్వల కోసం గిరిజన భవనాలు, కళాశాలల ఫంక్షన్ హాల్స్‌ను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. రవాణా ప్రక్రియ వేగవంతం చేసేందుకు ట్రాక్టర్లు, డీసీఎంలను వినియోగించాలని, రెండు రోజుల్లో లోడింగ్ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం చల్లసముద్రం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్‌కు రైతులు లారీలు, గన్ని బ్యాగుల కొరతపై ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కలెక్టర్ రవాణా శాఖ అధికారులతో మాట్లాడి తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే మార్క్‌ఫెడ్ అధికారులతో మాట్లాడి 50 వేల గన్ని బ్యాగులు సరఫరా చేయాలని సూచించారు. ప్రస్తుతం కేంద్రంలో 17 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. టేకులపల్లి వ్యవసాయ కమిటీ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ అక్కడ సుమారు 1.50 లక్షల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు తెలుసుకున్నారు. ప్రత్యామ్నాయ నిల్వల కోసం టేకులపల్లి ఉన్నత పాఠశాలలో తాత్కాలిక నిల్వలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పెట్రాల చిలక గ్రామంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములను వినియో గంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో 148 మంది హమాలీలు అందుబాటులో ఉన్నారని అధికారులు తెలపగా, నిల్వల తరలింపును వేగవంతం చేసేందుకు తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం బోడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడ 6 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు తెలుసుకున్నారు. గత మూడు రోజులుగా ట్రాక్టర్లతో వేచి ఉన్నామని రైతులు తెలియజేయగా, వెంటనే స్పందించిన కలెక్టర్ మొక్కజొన్నను కొత్తగూడెం మార్కెట్ యార్డుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. రవాణా, గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా సమన్వయంతో పనిచేసి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# రామయ్య తలంబ్రాలు అందుకున్న శ్రీరామ్ మధుమతి దంపతులు

**అందజేసి ఆశీర్వదించిన రామకోటి రామరాజు - రామయ్య కళ్యాణనికి గోటి తలంబ్రాలు అందించిన ఘనత వీరిది**



**గజ్వేల్ మే 13 మీడియా టు డే**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలను కల్యాణ శేష వస్త్రాలను బుధవారం నాడు నిజామాబాద్ జిల్లా రుద్రూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పారుపల్లి శ్రీరామ్ మధుమతి దంపతులకు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచల రామయ్య కళ్యానానికి గోటితో వడ్లు ఓలిచి అందించి రామభక్తిని చాటుకున్నారన్నారు. అందుకే వీరికి సేవలను కొనియాడి ముత్యాల తలంబ్రాలు అందించామన్నారు. ధార్మిక కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించడంలో ముందుండే వ్యక్తి అని వారి సేవలను కొనియాడారు.

# హార్టికల్చర్ కాలేజీ ప్రారంభానికి సర్వం సిద్ధం

**- ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**- ఉద్యానవన రంగంలో అశ్వారావుపేటకు ప్రత్యేక గుర్తింపు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే13(మీడియా టుడే): అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న హార్టికల్చర్ కాలేజీ ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. పామాయిల్ ఫ్యాక్టరీ ఆవరణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యానవన కళాశాల ఏర్పాటు ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీల్లో ఒకటని, ఇప్పుడు ఆ హామీ నెరవేరడం ఆనందంగా ఉందన్నారు.ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే నా రాజకీయ లక్ష్యం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా రేపు కాలేజ్ ప్రారంభం కానుందని తెలిపారు. భారీ సంఖ్యలో రైతులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొనసున్నారని చెప్పారు.అశ్వారావుపేట ప్రాంతం మిర్చి, మామిడి, పామాయిల్, కూరగాయల సాగుకు అనువైన ప్రాంతమని, ఈ ప్రత్యేకతను గుర్తించి ప్రభుత్వం హార్టికల్చర్ కాలేజీకి ఆమోదం తెలిపిందన్నారు.రైతు భవిష్యత్తు -- యువత విద్యాభివృద్ధే ప్రభుత్వ అసలు లక్ష్యం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కాలేజీ ద్వారా స్థానిక విద్యార్థులకు ఉద్యానవన రంగంలో ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన విద్య లభిస్తుందని చెప్పారు.రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, కొత్త పంటలపై పరిశోధనలు, శాస్త్రీయ సలహాలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. దీనివల్ల అశ్వారావుపేట ఉద్యానవన రంగంలో ఆదర్శ ప్రాంతంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రేపు రైతులతో ప్రత్యేక ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి సాగు విధానాలు, మార్కెట్ అవకాశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు కూడా శ్రీకారం చుడనున్నట్లు వెల్లడించారు. అశ్వారావుపేటను వ్యవసాయ, విద్యా రంగాల్లో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజ కవర్గంగా తీర్చిదిద్దుతాం అని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు.

## మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలని

# ఉబర్ ప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు

**హైదరాబాద్ లో ఉన్న ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు**

**ఉబర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (జజూ)ఖోస్రోషాహి తెలిపారు**



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 13: ప్రధాన నగరాల్లో పెరుగుతున్న పార్కింగ్ సమస్యపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉబర్ సంస్థకు సూచించారు. అవకాశం ఉంటే మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. ఉబర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (CEO) దారా ఖోస్రోషాహి నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి గారితో జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయింది. ఉబర్ సంస్థ వ్యాపార కార్యకలాపాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి వివరించారు. హైదరాబాద్ లో ఉన్న ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు ఖోస్రోషాహి తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన తొలి సెంటర్ ఇదేనని, ఇక్కడ 600 మంది ఇంజినీర్లు పనిచేస్తున్నట్లు వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆసక్తిని వ్యక్తీకరించారు. భవిష్యత్తులో మరింత విస్తరణ చేపడతామని తెలిపారు. అందుకు ప్రభుత్వ సహకారం ఉండాలని ముఖ్యమంత్రి గారిని కోరారు.దేశంలోని ప్రధాన నగరాల్లో పార్కింగ్ ప్రధాన సమస్యగా మారిందని ముఖ్యమంత్రి గారు ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో ఇది మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలని ఉబర్ ప్రతినిధులకు సూచించారు.తగిన పార్కింగ్ సౌకర్యాలు లేక మెట్రో స్టేషన్ల వంటి ప్రాంతాల్లో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. ఈవీ ఛార్జింగ్ సెంటర్లతో పాటు పార్కింగ్ సెంటర్ల ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. ముఖ్యమంత్రి గారి సూచనలపై సమగ్రంగా అధ్యయనం చేస్తామని ఉబర్ ప్రతినిధి బృందం తెలిపింది.హైదరాబాద్‌కు సమీపంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్‌సిటీ అంశాన్ని ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. శంషాబాద్ విమానాశ్రయానికి 25 కిలోమీటర్ల దూరంలోనే చేపట్టిన ఫ్యూచర్ సిటీ 30 వేల ఎకరాల్లో నిర్మించే ఈ సిటీ ప్రపంచంలోనే ప్రత్యేకమైనదని అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన 500 కంపెనీలను ఫ్యూచర్ సిటీకి ఆహ్వానిస్తున్నామని, ఇప్పటికే పలు సంస్థలు తమ కార్యకలాపాల కోసం ముందుకు వచ్చాయన్నారు. ప్రాధాన్యతను వివరించారు. గత డిసెంబర్‌లో ఇక్కడ నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో 100కు పైగా కంపెనీలు పాల్గొని పెట్టుబడులకు ముందుకు వచ్చాయని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ కార్యాలయ నిర్మాణానికి దారా ఖోస్రోషాహి ఆసక్తి చూపించారు.ఈ సమావేశంలో ఉబర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (CBO) మధు కన్నన్ గారు, ఉబర్ ఇండియా ఎ సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్ గారు, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ గారు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి గారు పాల్గొన్నారు.

# వేసవి దుక్కి భూమికి బలం, రైతుకు లాభం



పంట కోత అనంతరం భూమిని లోతుగా దున్నే "వేసవి దుక్కులు" (ూబఎవవీ Ploughing) పద్ధతి రైతులకు దీర్ఘకాలిక లాభాలను అందించే కీలక వ్యవసాయ యాజమాన్య చర్యగా వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. వేసవి ఎండలో భూమిని దున్నడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, చీడపీడల నివారణ, నీటి నిల్వ, పెట్టుబడి తగ్గడం, దిగుబడి పెరుగుదల వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. నేల గుల్లబారి వేర్ల పెరుగుదలకు అనుకూల పరిస్థితులు కలుపు మొక్కలు, పురుగుల గుడ్లు, లార్వాల సహజ నియంత్రణ నేలలో సేంద్రియ కర్బనం మరియు మిత్ర సూక్ష్మజీవుల పెరుగుదల వర్షపు నీటి నిల్వ సామర్థ్యం మెరుగుదల సాగు ఖర్చులో తగ్గుదల అవకాశం పంట దిగుబడిలో పెరుగుదల సాధ్యం వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపిన వివరాల ప్రకారం, వేసవి దుక్కుల వల్ల నేల గట్టిపడిన పొరలు పగిలి గాలి ప్రసరణ మెరుగుపడుతుంది. భూమిలోని పోషకాలు సమానంగా కలవడంతో మొక్కల వేర్లు లోతుగా పెరిగి పోషకాలను సమర్థవంతంగా గ్రహిస్తాయి.వేసవి ఎండ తీవ్రత కారణంగా నేలలో దాగి ఉండే హానికర పురుగుల గుడ్లు, లార్వాలు, కోశస్థ దశలు (Pupa) బయటకు వచ్చి ఎండకు నశిస్తాయి. పక్షులు వాటిని ఆహారంగా తీసుకోవడం వల్ల సహజ నియంత్రణ జరుగుతుంది. దీంతో పురుగుమందుల వినియోగం గణనీయంగా తగ్గుతుంది.అలాగే ఎండు తెగుళ్లు, వేరు కుళ్లు వంటి వ్యాధులకు కారణమయ్యే శిలీంధ్ర బీజాలు అధిక ఉష్ణోగ్రతల వల్ల నశించి పంట కాలంలో వ్యాధుల తీవ్రత తగ్గుతుంది. వ్యవసాయ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం చీడపీడల ప్రభావం కూడా తగ్గే అవకాశం ఉంది.వేసవి దుక్కుల వల్ల భూమిలోని పంట అవశేషాలు, ఎండు గడ్డి తదితరాలు మట్టిలో కలిసిపోయి క్రమంగా సేంద్రియ కర్బన పదార్థంగా మారతాయి. దీనివల్ల నేలలో సేంద్రియ కర్బనం (ాశీఅఱశ్ రాతీపబఅఅ ఖుతీపీశీ) పెరిగి భూసారం మెరుగుపడుతుంది. మిత్ర సూక్ష్మజీవుల వృద్ధికి కూడా ఇది అనుకూల పరిస్థితులు కల్పిస్తుంది. వేసవి దుక్కుల వల్ల భూమిలో గాలి ప్రసరణ, తేమ నిల్వ, సేంద్రియ పదార్థాల కలయిక మెరుగుపడటంతో వానపాములకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. దీంతో వానపాముల సంతతి పెరిగి నేల మరింత గుల్లగా మారుతుంది. వానపాములు భూమిలో సహజంగా సొరంగాలు తయారు చేయడం వల్ల నీరు, గాలి సులభంగా లోనికి చేరి భూసారం పెరగడానికి సహాయపడుతుంది.నీటి యాజమాన్యంలో కూడా వేసవి దుక్కులు కీలక పాత్ర పోషిస్తాయి. దుక్కి చేసిన భూమి గుల్ల బారడం వలన తొలి వర్షపు నీటిని భూమిలోకి ఇంకించుకుంటుంది. దీనివల్ల భూమిలో తేమ ఎక్కువకాలం నిల్వ ఉండి వర్షాభావ పరిస్థితుల్లో కూడా పంట నిలబడే అవకాశాలు పెరుగుతాయి.ఆర్థికంగా కూడా ఈ పద్ధతి రైతులకు మేలు చేస్తుంది. కలుపు నివారణ, పురుగుమందుల ఖర్చులు తగ్గడం వల్ల రైతులకు ఖర్చు ఆదా అవుతుంది. అదనంగా దిగుబడి పెరగడం ద్వారా మరింత ఆదాయం పొందే అవకాశం ఉంటుంది. రైతులకు సూచనలు: పంట కోత పూర్తయిన వెంటనే భూమిలో స్వల్ప తేమ ఉన్నప్పుడు దుక్కులు చేయాలి భూమిని లోతుగా దున్నడం ఉత్తమం వీలైతే భూమిని ఏటవాలుగా దున్నడం ద్వారా వర్షపు నీరు భూమిలోకి ఎక్కువగా ఇంకుతుంది దుక్కుల అనంతరం పంట అవశేషాలను భూమిలో కలపడం ద్వారా సేంద్రియ కర్బనం పెరుగుతుంది వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచిస్తూ, వేసవి దుక్కులను కేవలం ఒక వ్యవసాయ పనిగా కాకుండా, భూమి ఆరోగ్యాన్ని కాపాడే దీర్ఘకాలిక పెట్టుబడిగా భావించాలని పేర్కొన్నారు. ఈ పద్ధతిని పాటించడం ద్వారా భూసారం పెరగడంతో పాటు సాగు ఖర్చు తగ్గి, లాభసాటి వ్యవసాయ సాధ్యమవుతుందని తెలిపారు.శ్రీ. డా.బి. గోపి , ఐ.ఏ.ఎస్, వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ శాఖ, హైదరాబాద్, తెలంగాణ.

## ధాన్యం బస్తాల దిగుమతి, మిల్లింగ్ ప్రక్రియల పరిశీలన చేసిన కలెక్టర్

**రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ**



నిజామాబాదు, మే 13 (మీడియా టుడే ప్రతినిధి): జిల్లా కేంద్రానికి సమీపంలో గల ఖానాపూర్ లోని రైస్ మిల్లులను కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. లక్ష్మీ బాలాజీ రైస్ మిల్లును, శ్రీ సిద్ధి రామేశ్వర ప్రైవేట్ లిమిటెడ్ మిల్లులను సందర్శించారు. మిల్లులకు కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల ధాన్యం పంపించారు, వాటిని దిగుమతి చేసుకున్నారా, ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిపారు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఎలా భద్రపరుస్తున్నారు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. మిల్లుల వద్ద ఏమైనా తరుగు తీస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎక్కువగా ఏ రకం ధాన్యం వస్తోందని వివరాలు సేకరించారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యాన్ని వెంటవెంటనే దిగుమతి చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. ధాన్యం నిల్వలను సకాలంలో దించుకోకపోతే వర్షాల వల్ల తడిసిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. అవసరమైతే ఎక్కువ సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో మిల్లింగ్ చేయాలని హితవు పలికారు. ధాన్యం నిల్వలు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. ధాన్యం నిల్వ చేసేందుకు సమీపంలోని రైతు వేదికలను వినియోగించుకోవాలని తెలిపారు. మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునే విషయంలో జాప్యానికి తావులేకుండా పక్కాగా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్, రైస్ మిల్లుల నిర్వాహకులు వి. మోహన్ రెడ్డి, శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# బెట్టింగ్ యాప్ జోలికి పోవద్దు

## మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్



మెదక్ పట్టణంలో మంగళవారం నాడు మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ బెట్టింగ్ యాప్ల జోలికి వెళ్లకూడదని ఒకసారి దానికి అలవాటు పడితే డబ్బులు అనవసరంగా వృధా అవుతుందని తెలిపారు. ఇంతవరకు బెట్టింగ్ యాప్ లలో చాలామంది ఉన్నత చదువులు చదువుకున్నవారే అధికంగా ఈ బెట్టింగ్ యాప్లను వాడికి మోసపోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు.

# పెద్దమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి



మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 13 చందాపూర్‌లో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి.మెదక్ జిల్లా శంకరంపేట మండలంలోని చందాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మాహించిన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో బుధవారం మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పెద్దమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులను అభినందించారు. అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని కోరుతూ, దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం చందంపేట్ బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సురేష్ వివాహము మండల కేంద్రంలోని రాధాస్వామి ఫంక్షన్ హాల్ లో అదే అదేవిధంగా శంకరంపేట్ బిఆర్ఎస్ కార్యకర్త హేమ.నర్సింలు కుమార్తె వివాహం కూడా మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకరంపేట ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి.రాజు,పట్టణ అధ్యక్షులు హేమ చంద్రం, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, కుమార్ గౌడ్, సర్పంచ్ లు చెన్నెగొని కృష్ణ గౌడ్, ఇమ్మడి నరేష్, నాయిని ప్రవీణ్, మాజీ సర్పంచ్ సుంకరి కుమార్ గౌడ్, మంచాల లక్ష్మణ్, తాటికొండ శ్రీలత స్వామిరాజ్, పదాల రమాదేవి శ్రీనివాస్, మండల నాయకులు యేమ చంద్రం, యేమ శ్రీనివాస్, యెల్లోళ్ల నవీన్, ఆలూరి రవి, , శేరి స్వామి, , చెన్నెగొని శేఖర్ గౌడ్, ముదిరాజ్ సంఘం నాయకులు శివరాములు, సత్యనారాయణ, పోతరాజు రాజు, పోతరాజు శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో బాధితులకు వేగవంతమైన సహాయం అందించాలి

**భరోసా సెంటర్‌ను తనిఖీ చేసిన అదనపు**

**ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్**



మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 13 లైంగిక వేధింపులకు గురైన మహిళలు, బాలలకు భరోసా సెంటర్ ద్వారా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నామని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్‌ను ఆయన సందర్శించి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించిన అదనపు ఎస్పీ.. పోక్సో కేసులు, లైంగిక వేధింపుల బాధితుల రక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందిస్తున్న వైద్య సేవలు, మానసిక కౌన్సెలింగ్, న్యాయ సహాయం, అవగాహన కార్యక్రమాల అమలు తీరును సమగ్రంగా పరిశీలించారు.లైంగిక దాడులు, వేధింపులకు గురైన మహిళలు, బాలల పట్ల సిబ్బంది మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. బాధితుల్లో భయాందోళనలు తొలగించి ధైర్యం కల్పించాలని, ప్రతి కేసులో సకాలంలో న్యాయ, వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే బాధితులకు మానసిక బలం చేకూర్చే విధంగా కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు. పోక్సో చట్టాలపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. వేధింపులు, అత్యాచారాలు, నిరాదరణకు గురైన మహిళలు, పిల్లలకు ఒకే చోట న్యాయపరమైన, వైద్యపరమైన సేవలు, సామాజిక భద్రత, మానసిక ధైర్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర పోలీస్ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాధితులకు అవసరమైన అన్ని సేవలను సమన్వయంతో అందిస్తున్నామని చెప్పారు.లైంగిక వేధింపులకు గురైన వారు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని అదనపు ఎస్పీ పిలుపునిచ్చారు. మహిళలు, బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు కఠినంగా అమలులో ఉన్నాయని, లైంగిక వేధింపులు లేదా దాడులకు పాల్పడిన వారికి కఠినమైన జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో భరోసా కోఆర్డినేటర్ సౌమ్య, లీగల్ అడ్వైజర్ శ్వేతతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బక్రీద్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**గోవుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా - వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ సి.వి ఆనంద్ ఆదేశాలు**



మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 13

బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర డీజీపీ సి.వి ఆనంద్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, కమిషనరేట్ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.గోవుల అక్రమ రవాణా, గోవధ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని డీజీపీ స్పష్టం చేశారు. పశువుల రవాణాకు సంబంధించి ఆరోగ్య ధృవీకరణ పత్రాలు, అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాష్ట్ర సరిహద్దులు, చెక్‌పోస్టులు, ప్రధాన రహదారులు, పశువుల రవాణా ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో 24 గంటల నిఘా కొనసాగించాలని సూచించారు. అలాగే గోవుల రవాణా పేరుతో కొందరు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం, అల్లర్లు సృష్టించే ప్రయత్నాలు చేసినా ఉపేక్షించబోమన్నారు. చట్టాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా పోలీసు శాఖదేనని స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అలాంటి పోస్టులు పెట్టే వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించారు. మసీదులు, ప్రార్థనా స్థలాలు, మార్కెట్లు, రద్దీ ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా పోలీసు అధికారులతో మాట్లాడిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్.. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మసీదులు, ప్రధాన కూడళ్ల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. గోవుల అక్రమ రవాణాపై కఠిన నిఘా కొనసాగించాలని, చెక్‌పోస్టుల్లో వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని తెలిపారు.ప్రజలు పరస్పర సామరస్యంతో, సోదరభావంతో బక్రీద్ పండుగను జరుపుకోవాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో డియస్పిలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, సీఐ లు సందీప్ రెడ్డి, జాన్ రెడ్డి,మహేష్, రేణుక, రాజశేఖర్ రెడ్డి, కృష్ణ మూర్తి, సైదా నాయక్, ఎసై గంగా రాజు, వెటర్నరీ డిపార్ట్మెంట్ అధికారులు, పాల్గొన్నారు.

# బండి భగీరథ ను వెంటనే అరెస్టు చేయాలి

**నైతిక బాధ్యత వహిస్తూ బండి సంజయ్ ఎంపీ పదవికి రాజీనామా చేయాలి**

**లిబాధిత కుటుంబాని న్యాయంచేయాలి - సిపిఎం డిమాండ్**

మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 13


కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు ఇంతవరకు అరెస్ట్ చేయకపోవడం ఏమిటని ఇలాంటి కేసులో పేదొడు అయ్యి ఉంటే పోలీసులు నిమిషాల్లో అరెస్ట్ చేసేవారని కేంద్రమంత్రి కొడుకు అయినందువల్ల పోలీసులు నిర్లక్ష్యం చేస్తున్నట్లుగా కనబడుతుందని,బండి సాయి భగీరతను వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు బి.పద్మ,జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం జిల్లా కేంద్రంలోనీ పోస్టపీసు వద్ద నిరసన కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు బి.పద్మ ,జిల్లా కార్యదర్శి కె.నర్సమ్మ,మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు, బండి సాయి భగీరథ బాలికను వేధించి బలవంతంగా మద్యం తాగించి అత్యాచారం చేసిన కేసులో పోలీసులు అనుసరిస్తున్న తీరు సరి అయింది కాదన్నారు. నిందితుడు గతంలో సైతం విద్యాసంస్థల్లో ర్యాగింగ్ చేయడం విద్యార్థులపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడటం వంటి అనేక ఆరోపణలు ఎదుర్కొన్న సంగతి బిజెపి నాయకులు మరిచిపోరాదన్నారు.నిరంతరం దేశం కోసం ధర్మం కోసం అని మాట్లాడే బిజెపి నాయకులు కేంద్రమంత్రి కుమారుడి ఘటనపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు.పొద్దున లేచినా దగ్గర నుండి రాత్రి వరకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బేటీ బచాఓ అని మాట్లాడుతారు.మరి ఇప్పుడు బేటా బచావో చేస్తున్నారా అని ప్రశ్నించారు.ప్రజా ప్రతినిధులకుఒక న్యాయం పేదలకు ఒక న్యాయము ఉంటుందా అని ప్రశ్నించారు. దేశంలో చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థలను బీజేపీ నిర్వీర్యం చేస్తుందని చెప్పడానికి ఇదే ఉదాహరణ అని అన్నారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యనిపై చర్యలు



తీసుకోవాలని రాజకీయ పార్టీలు సామాజిక ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తుంటే విషయాన్ని పక్కదోవ పట్టించడానికి దేశం గురించి ధర్మం గురించి మాటలు చెప్పడం కాదని, కేంద్రమంత్రి కుమారుడు తప్పు చేయనప్పుడు బాధిత కుటుంబానికి డబ్బులు ఎందుకు చెల్లించారో బిజెపి నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఘటనపై విచారణ చేయకుండా కాలయాపన చేయడం సరైనది కాదన్నారు తక్షణమే ఘటన పై సమగ్ర విచారణ జరిపించి చట్ట పరమైన చర్య తీసుకోవాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలకు గురికాక తప్పదని హెచ్చరించారు. జూవీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు జె సంతోష్, పార్టీ సభ్యులు దుర్గ, యాదగిరి, వెంకట్,షౌకత్ తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప స్వామి దయతో ప్రజలు చల్లగా ఉండాలి

**గాంధారిపల్లి బీరప్ప స్వామి జాతర ఉత్సవాల్లో మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మదేవేందర్ రెడ్డి.**



మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 13

మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలంలోని గాంధారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన బీరప్ప స్వామి జాతర మహోత్సవాల్లో మండల నాయకులతో కలిసి మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మదేవేందర్ రెడ్డి పాల్గొని బీరప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బీరప్ప స్వామి దయతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు, పండుగలు మన సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడతాయని అన్నారు. ఇలాంటి ఉత్సవాలు గ్రామాల్లో భక్తి భావనను పెంపొందించడమే కాకుండా ప్రజల మధ్య ఐక్యతను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో జాతరను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. గ్రామ దేవతల పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసం, భక్తి భావం తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక గుర్తింపని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలా గౌడ్,పాపన్నపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామ్ రెడ్డి,సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షులు కుమ్మరి జగన్ మాజీ సర్పంచ్ లు దావుల. శ్రీనాథరావు,లింగారెడ్డి ఏడుకొండలు,స్రవంతి శ్రీనివాస్ గాంధారి పల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విశ్వాస్ రెడ్డి, బిఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు,యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# జన గణనలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**జన గణనలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు.**

మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 13

బుధవారం అల్లాదుర్గం మండలంలోని గడి పెద్దాపూర్ గ్రామంలోని జనగణన 2027 ను తాహసిల్దార్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..1881 సంవత్సరం నుండి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి సెన్సస్ నిర్వహించబడుతోందని, కోవిడ్ కారణంగా ఆలస్యమైనప్పటికి ఇప్పుడు 16వ జన గణన చేపడుతున్నామని తెలిపారు. సర్వేలకు భిన్నంగా సెన్సస్ చట్టబద్ధంగా నిర్వహించబడే ప్రక్రియ అని, ఇందులో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ వివరాలను ఇవ్వాలని, ఎవరూ సమాచారం దాచకూడదని స్పష్టం చేశారు. జనగణన రెండు దశల్లో నిర్వహిస్తారని పేర్కొన్నారు. మే 11 నుండి జూన్ 9 వరకు మొదటి దశగా హౌస్ లిస్టింగ్ చేపట్టి ఇళ్లకు సంబంధించిన 33 ప్రశ్నలపై వివరాలు సేకరిస్తామని చెప్పారు. ఇందులో నీటి కనెక్షన్, మరుగుదొడ్డి, గ్యాస్ కనెక్షన్, ఫోన్, ఇంటర్నెట్, తరచుగా వినియోగించే ఆహార ధాన్యాలు వంటి అంశాలు నమోదు చేస్తారని మొత్తం 33 ప్రశ్నల ద్వారా గృహ వివరాలు సేకరించి డిజిటల్‌గా భద్రపరుస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఐక్యతకు నిదర్శనం ఎర్రవల్లి- పీర్ల ఆషర్ఖానుకు రెడ్డి సంఘం ఆర్థిక సాయం

మర్కుక్ మే 13 (మీడియా టుడే)



ఎర్రవల్లి గ్రామం ఐక్యతకు మరోసారి నిదర్శనంగా నిలిచింది. గ్రామంలోని నిర్మాణంలో ఉన్న పీర్ల ఆషర్ఖానుకు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఇలాంటి సహాయం అందించిన రెడ్డి సంఘం కు ముస్లిం మైనార్టీ నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఇలాగే అన్ని కులాలు కుల మతాలకతీతంగా ఆర్థిక సాయం అందించినట్లయితే నిర్మాణం పూర్తి చేసుకుంటుంది. ఈ సందర్భంగా అజిత్ పాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి ,రాజేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, రామచంద్రారెడ్డి ,సుధాకర్ రెడ్డి, మిట్టపల్లి రాజిరెడ్డి మరియు అన్వర్ పాషా,చాంద్ పాషా ,ఉస్మాన్ గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ**

మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 13



మెదక్ జిల్లా యందు గిరిజన విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులకు తెలియజేయునది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట, రామంతపూర్ లో 2026 - 27 విద్యా సంవత్సరంలో 1వ తరగా ఇశ్లీగ్లీష్ మీడియంలో 6 గురికి (బాలురు3, బాలికలు3) విద్యార్థిని విద్యార్థుల ప్రవేశము కొరకు దరఖాస్తులు ఆహ్వానించినైనది .విద్యార్థిని విద్యార్థులు తేది :01-06-2019 నుండి 31-05-2020 లోపు జన్మించిన వారై ఉండవలెను.ఆసక్తి గల వారు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు ఫారము నింపి రెండు ఫోటో లతో పాటు సంబందిత తహసిల్దార్ చే దృవీకరించబడిన మీ సేవ నుండి పొందిన కులము , 01-04-2026 ర్వాత తీసుకున్న ఆదాయము, నివాస దృవీకరణ సర్టిఫికేట్ ,విద్యార్ధి పుట్టిన తేది ధ్రువీకరణ పత్రముతో పాటు తల్లి తండ్రుల యొక్క సంవత్సర ఆదాయము గ్రామ పరిదిలో రూ.1,50,000/- పట్టణ పరిదిలో రూ.2,00,000/- మించి ఉండరాదు. ఒరిజినల్ దృవీకరణ పత్రములు తపరచవలయును.దరఖాస్తులను ఫారములు ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్, 2వ అంతస్తు, రూమ్ నెం. ఎస్ 17 లో గల జిల్లా గిరిజ భివృద్ధి అధికారి కార్యాలయము, మెదక్ జిల్లా నుండి కార్యాలయపు పని వేళలో ఉచితంగా పొందగల దరఖాస్తులను తేది:-18-05-2026 సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికా ర్యాలయములో స్వీకరించబడును. అదే విదంగా తేది :22-05-2026 రోజున ఉదయం 11:00 గంటల ల్లా కలెక్టర్ మెదక్ గారి ఆధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల తల్లి తండ్రుల సమక్షములో ఎంపిక కమిటి ఆధ్వర్యంలో డ్రా తీసి ఎంపిక చేయబడును. కావున ఈ అవకాశామును విద్యార్థిని విద్యార్థ తండ్రులు సద్వినియోగం చేసుకోగలరని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియ ప్రారంభం

**దళిత నాయకులు దరఖాస్తు చేసుకోవాలని పిలుపు**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి, ఖమ్మం జిల్లా అబ్జర్వర్ వెంకట నరసయ్య**

మీడియా టుడే ఖమ్మం ఆర్సి



ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సంబంధించిన ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ కమిటీలను రద్దు చేసి కొత్త కమిటీల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అబ్జర్వర్ గా వెంకట నరసయ్యను నియమించిన రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు సోమవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ను మర్యాదపూర్వకంగా వెంకట నరసయ్య కలిశారు. ఈ సందర్భంగా వెంకట నరసయ్య మాట్లాడుతూ ఖమ్మం డిసిసి ఆదేశాల మేరకు నూతన ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొరకు దళిత నాయకులు 16 మీ శనివారం ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షులు అబ్జర్వర్ వెంకట నరసయ్య సమక్షంలో దరఖాస్తులు స్వీకరించబడతాయన్నారు. ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని, నూతి సత్యనారాయణ గౌడు అబ్జర్వర్ వెంకటన్నసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కిలారి అనిల్, కొట్టే రాజశేఖర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గజ్జి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా ధాన్యం కొనుగోలు జరగాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**జిల్లాలో వేగంగా ధాన్యం కొనుగోలు జరగాలని కలెక్టర్ అధికారం సూచించారు.**



మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 13

పాపన్నపేట్ మండలంలోని కుర్తివాడ గ్రామంలోని ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఎస్ఓ డి ఎం సి ఎస్ ఓ గారితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. స్థానిక హమాలీలను 100 శాతం వినియోగించుకోవాలని , ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన అనంతరం రైతులకు వెంటనే రశీదులు ఇవ్వాలని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి కోతలు ఉండకూడదని ఆదేశించారు. పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎంలను పూర్తిస్థాయిలో వినియోగించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద, నిర్వాహకులు పాల్గొన్నారు.

## జిల్లా SC & ST విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులను అభినందించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 13)

జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా గద్వాల నియోజక వర్గం నుంచి నియమింపబడిన కురుమన్న, సురేష్ నాయక్ లను ఈ రోజు గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నియామక పత్రాలు అందజేసి అభినందించారు. దళిత గిరిజనుల అభివృద్ధి కోసం నిజాయితీగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు విజయ్ కుమార్ రాజారెడ్డి నాయకులు మేస్త్రి తిమ్మప్ప సవారన్న తదితరులు పాల్గొన్నారు.

## బండి భగీరథ ను వెంటనే అరెస్టు చేయాలి

**- నైతిక బాధ్యత వహిస్తూ బండి సంజయ్**

**- ఎంపీ పదవికి రాజీనామా చేయాలి**

**పివైఎల్ జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య డిమాండ్**




జోగులాంబ గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి( మే 13)

గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు, దానయ్యమాట్లాడుతూ. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ బాలికను వేధించి బలవంతంగా మద్యం తాగించి అత్యాచారం చేసిన కేసులో పోలీసులు అనుసరిస్తున్న తీరు సరి అయింది కాదన్నారు. నిందితుడు గతంలో సైతం విద్యాసంస్థల్లో ర్యాగింగ్ చేయడం విద్యార్థులపై దాడులు,దౌర్జన్యాలకు పాల్పడటం వంటి అనేక ఆరోపణలు ఎదుర్కొన్న సంగతి బిజెపి నాయకులు మరిచిపోరాదన్నారు. నిరంతరం దేశం కోసం ధర్మం కోసం అని మాట్లాడే బిజెపి నాయకులు కేంద్రమంత్రి కుమారుడి ఘటనపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులకు ఒక న్యాయం పేదలకు ఒక న్యాయము ఉంటుందా అని ప్రశ్నించారు. దేశంలో చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థలను బీజేపీ నిర్వీర్యం చేస్తుందని చెప్పడానికి ఇదే ఉదాహరణ అని అన్నారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యునిపై చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీలు సామాజిక ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తుంటే విషయాన్ని పక్కదోవ పట్టించడానికి దేశం గురించి ధర్మం గురించి నీతులు వల్లించడం వగల ఏడ్పులు ఏడవడం బిజెపి నాయకులకే చెల్లిందన్నారు. కేంద్రమంత్రి కుమారుడు తప్పు చేయనప్పుడు బాధిత కుటుంబానికి డబ్బులు ఎందుకు చెల్లించారో బిజెపి నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దేశంలో ప్రతి పక్షపాలిత రాష్ట్రాలలో ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు రోడ్డుమీదికి వచ్చే బిజెపి మహిళ సంఘాల నాయకులు సైతం నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఘటనపై విచారణ చేయకుండా కాలయాపన చేయడం సరైనది కాదన్నారు. తక్షణమే ఘటన పై సమగ్ర విచారణ జరిపించి చట్ట పరమైన చర్య తీసుకోవాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలకు గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మిచేడు కార్తీక్ కోళ్ల అంజి దొరబాబు నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు

**డాక్టర్ కోటి రత్నం మునగాల ప్రాథమిక వైద్యశాల**

**డాక్టర్ రవీందర్ పై విచారణ చేపట్టిన ఉన్నతాధికారుల కమిటీ**



మునగాల, మే13 (మీడియా టుడే)-:

మునగాల ప్రాథమిక వైద్యశాల నందు డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రవీందర్ పై ఇటీవల వచ్చిన అభియోగాలపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత అధికారుల కమిటీ బుధవారం విచారణ చేపట్టింది. స్థానిక వైద్యశాల నందు ఎం ఎల్ హెచ్ పి గా పనిచేస్తున్న దివ్య స్థానిక డాక్టర్ రవీందర్ తన విధులకు ఆటంకం కల్పిస్తున్నారని, తనను మానసిక వేధింపులకు, పని ఒత్తిడికి గురి చేస్తూవ్యక్తిగతంగాదుర్భాషలాడుతున్నారని ఆరోపిస్తూ, ఇటీవల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ కు ఫిర్యాదు చేయగా, స్పందించిన ఆయన జిల్లా స్థాయిలో విచారణ కమిటీ ఏర్పాటుచేసి డాక్టర్ రవీందర్ పై పూర్తిస్థాయి విచారణ నిర్వహించి నివేదిక అందజేయాలని ఆదేశించడంతో ,జిల్లాస్థాయి ఉన్నతాధికారులు విచారణ ప్రారంభించారు, దీనిలో భాగంగా వైద్యశాల నందు ఎం ఎల్ హెచ్ పి గా పని చేస్తున్న దివ్య నుండి రాతపూర్వకంగా వాగ్మూలం స్వీకరించారు, ఈ సందర్భంగా పిఓసి హెచ్ ఐ పరిపాలన అధికారి డాక్టర్ కోటిరత్నం, డిప్యూటీ డిఎం హెచ్ ఓ కోదాడ డాక్టర్ ఎం మాధవ్ కుమార్ లు మాట్లాడుతూ, రోజువారివిధుల నిర్వహణలో అలసత్వం వహిస్తూ తోటి ఉద్యోగుల పట్ల అనుచిత ప్రవర్తన మానసిక వేధింపులు లేదా అధికార దుర్వినియోగానికి తావు లేకుండా ఉండేలా. భవిష్యత్తులో ఇటువంటి ఫిర్యాదులు పునరావృతం కాకుండా నివేదిక అనంతరం సిసిఏ నిబంధనలకు అనుగుణంగా క్రమశిక్షణ చర్యలు చేపడతామని. తోటి ఉద్యోగుల మధ్య పరస్పర సమన్వయం విధి నిర్వహణలో క్రమశిక్షణ మరియు స్నేహపూర్వక వాతావరణం కొనసాగించాలని సూచనలు చేశారు. రవీందర్ పై విచారణ పూర్తి చేసిన అనంతరం నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందచేస్తామని వారు తెలిపారు.

# నీట్-2026 పేపర్ లీకేజీ

**కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం - ఏఐవైఎఫ్ ఆగ్రహం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి**

**మేడ్చల్ జిల్లా ఏఐవైఎఫ్ డిమాండ్**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మీడియా టుడే), మే 13:

దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల వైద్య విద్య కలలను నీట్-2026 పేపర్ లీకేజీ ఆరోపణలు చిన్నాభిన్నం చేశాయని, ఇది కేంద్రంలోని మోడీ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అఖిల భారత యువజన సమాఖ్య మేడ్చల్ జిల్లా సమితి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం మేడ్చల్ జిల్లా ఈసీఐఎల్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను దహనం చేసి, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దంటూ నినాదాలు చేశారు.

**మాఫియాతో యంత్రాంగం కుమ్మక్కు:**

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. మే 3న నిర్వహించిన నీట్ పరీక్షలో లీకేజీ వ్యవహారం బయటపడటం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోందన్నారు. సుమారు 22.79 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కోచింగ్ మాఫియా, అధికార యంత్రాంగం కుమ్మక్కై ఆడుకుంటున్నాయని విమర్శించారు. గతంలో అక్రమాలు జరిగినప్పుడే కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే, నేడు మరోసారి పేపర్ లీక్ చేసే సాహసం చేశారని ఆరోపించారు. పారదర్శకత గురించి మాట్లాడే కేంద్రం, కనీసం ఒక పరీక్షను కూడా సక్రమంగా నిర్వహించలేకపోవడం విచారకరమన్నారు.

**సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలి:**

పరీక్షల నిర్వహణలో వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని, ఈ కుంభకోణంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో న్యాయ విచారణ జరిపించాలని కోరారు. లీకేజీకి కారణమైన అధికారులను, దళారులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు.

**ఆర్థికంగా, మానసిక ఒత్తిడిలో విద్యార్థులు:**

పరీక్షల అనిశ్చితి వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని, కోచింగ్ మరియు హాస్టల్ ఫీజులతో వారి తల్లిదండ్రులు ఆర్థికంగా కుదేలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థులకు భరోసా కల్పించాలని, ఎటువంటి అదనపు ఫీజులు లేకుండా పకడ్బందీగా పునఃపరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే దేశవ్యాప్త ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు శేఖర్, వికాస్, మురళి, రవళి, కిరణ్మయి, దీప్తి, కుమార్, నదీమ్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల బలోపేతం

**మనందరి బాధ్యత - ప్రభుత్వ విద్య ద్వారానే విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి ,వికాసం**

**ప్రభుత్వ బడిలో పిల్లల నమోదు పెంచడానికి స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలి.**

**నియోజకవర్గస్థాయి సర్పంచులకు మున్సిపల్ కౌన్సిలర్లకు విద్యా వారోత్సవాలు-అవగాహన కార్యక్రమం.**




కోదాడ, మే 13 (మీడియా టుడే)-:

ప్రభుత్వ విద్య ద్వారానే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి వికాసం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి కే అశోక్ పేర్కొన్నారు. ప్రభుత్వ బడులలో పిల్లల నమోదు పెంచడానికి, విద్యాభివృద్ధికి స్థానిక ప్రజా ప్రతినిధులు బడిబాట కార్యక్రమంలో పాల్గొని కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం, మే 11 నుండి 17 వరకు జరుగుతున్న విద్యా వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు కోదాడ పట్టణంలో సిసి రెడ్డి విద్యా నిలయంలో ఏర్పాటు చేసిన కోదాడ నియోజకవర్గం లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు. ప్రభుత్వ బడుల నిర్వహణలో ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం, పర్యవేక్షణ జరగాలని సూర్యాపేట జిల్లా విద్యాధికారి కె.అశోక్ గారు కోరారు. ప్రభుత్వ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్య అందరికీ సమాన విద్యాలభిస్తుందని, 2026 పదవ తరగతి పరీక్షల ఫలితాలలో సూర్యాపేట జిల్లా రాష్ట్ర స్థాయిలో ఏడవ స్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమని తెలిపారు. అందరి సమిష్టి రానున్న విద్యా సంవత్సరంలో మొదటి మూడు స్థానాలలో ఉండేందుకు ప్రణాళికబద్ధంగా కృషి జరుగుతుందని తెలిపారు. 2026- 27 విద్యా సంవత్సరంలో గ్రామీణ పట్టణ ప్రాంతాల పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాభివృద్ధికి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, మధ్యాహ్న భోజనంతోపాటు రానున్న విద్యా సంవత్సరంలో పాఠశాలలో ఉదయం పూట అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు. ఎడ్యుకేషన్ కిట్, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, స్కూలు డ్రెస్సు సకాలంలో అందించడం ద్వారా తోడ్పాటునందిస్తుందని తెలిపినారు. సూర్యాపేట జిల్లా ఎం పి ఓ రాంబాబు గారు, డి ఎల్ పి ఓ పార్థసారధి గారు మాట్లాడుతూ, స్థానిక ప్రజా ప్రతినిధులు సర్పంచులు మున్సిపాలిటీ కౌన్సిలర్లు ప్రభుత్వ బడి విద్యా పథకాలను ప్రతినెల సందర్శించి పరిశీలించాలని, పిల్లల నమోదు, హాజరు శాతం పెరుగుదలకు, బడి ఈడు పిల్లలు బడిలో ఉండేటట్లు డ్రాప్స్ రేటు తగ్గేటట్లు, స్థానిక విద్యావేత్తలు పాఠశాల పూర్వ విద్యార్థుల దాతల సహాయ సహకారాలను తీసుకుని పాఠశాల మౌలిక వసతుల కల్పనలో, సాంకేతిక విద్య ప్రభుత్వ బడుల సర్వాంగ సుందరంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దటంలో మనందరి బాధ్యతగా భాగస్వామ్యం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్య ప్రాధాన్యతను, ప్రైవేటు విద్యా ప్రభుత్వ విద్య మధ్య వ్యత్యాసాలను గ్రామస్థాయి సమావేశం ఏర్పాటు చేసుకొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలో ప్రతినెల జరిగే ఎస్ఎంసి, పిటిఏ సమావేశాలలో గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొని ఉపాధ్యాయులతో సత్సంబంధాలు సూచనలు సలహాలతో ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన జానపదాలు ఆకట్టుకున్నాయి. విద్యా వారోత్సవాలు అవగాహన శిక్షణ కార్యక్రమానికి కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ అధ్యక్షత వహించగా, అనంతగిరి ,చిలుకూరు, మునగాల ,నడిగూడెం, మోతే, మండలాల ఎంఈఓ లు శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, గోపాల్ రావు, డి ఆర్ పి వి. రమేషు మాట్లాడినారు. కోదాడ నియోజకవర్గస్థాయి వివిధ మండలాల ఏం ఆర్ సి సిబ్బంది, ఉపాధ్యాయులు ఎస్. కె ఖాజామీయా, బడుగుల సైదులు , పద్మ, విజయ కోదాడ నియోజకవర్గం గ్రామ సర్పంచులు, కోదాడ మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ములుగు సాంస్కృతిక వైభవం ఉత్సవాలల్లో పాల్గొనే వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలి

**మే 13 నుంచి 18 వరకు అవకాశం - జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**

ములుగు జిల్లా బ్యూరో మే13( మీడియా టుడే)

ములుగు జిల్లాలో మే 20 నుంచి 22 వరకు నిర్వహించే ములుగు సాంస్కృతిక వైభవం ఉత్సవాలలో పాల్గొనేందుకు జిల్లా ప్రజలు, కళాకారులు, క్రీడాకారులు, విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తుందని, ఉత్సవాలపై ప్రజలకు తెలియజేసేలా విస్తృత ప్రచారం కల్పించాలని, సోషల్ మీడియా, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్రీడల విభాగం లో వాలీబాల్, చెస్, క్యారమ్స్ , సాంస్కృతిక కార్యక్రమాల విభాగంలో రంగోలి పోటీ, ఫుడ్ స్టాళ్లు, మెహందీ పోటీ, హెయిర్ స్టైల్ పోటీ, టగ్ ఆఫ్ వార్, గిరిజన నృత్య ప్రదర్శన, కవి సమ్మేళనం లలో పాల్గొనే వారు తమ వివరాలను నమోదు చేసుకోవాలని, అదే విధంగా ములుగు అభివృద్ధి,ప్లాస్టిక్ రహిత ములుగు,డ్రగ్స్ రహిత ములుగు అనే మూడు అంశాలపై రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ విభాగం లో ఒక టీమ్‌కు 3 మంది చొప్పున, ప్రతి అంశంపై 5 టీమ్‌ల వరకు నమోదు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలిగిన ప్రజలు, మహిళలు, కళాకారులు,విద్యార్థులు, క్రీడాకారులు మే 13 నుంచి మే 18, 2026 వరకు జిల్లా యువజన కార్పొరేషన్ అధికారి ధర్మ నాయక్ సెల్ నంబర్ 7032153610 లేదా డివైఎస్ఓ రామ్మోహన్ 7207503775 కు ఆన్‌లైన్ విధానం లో వాట్సాప్ ద్వారా తమ వివరాలు పంపించాలని, ఆఫ్‌లైన్ విధానంలో జిల్లా యువజన కార్పొరేషన్ కార్యాలయం లేదా జిల్లా యువజన క్రీడల శాఖ కార్యాలయం లో తేది. 18.5.2026 సాయంత్రం 5.00 గంటలలోపు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.



## కాటారం నూతన ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరణ

**ఆర్డీవో డి రవీందర్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే13:

జిల్లాలోని కాటారం ఆర్డిఓ బాధ్యతలు స్వీకరించిన డి రవీందర్ బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ ఆర్డిఓ రవీందర్ కు శుభాకాంక్షలు తెలియచేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఆర్డిఓ రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతల మేరకు ప్రజలకు సేవలు అందించేందుకు విధులు నిర్వహిస్తానని తెలిపారు.

# తెలుగోనిపల్లి ప్యాడీ కొనుగోలు కేంద్రంలో నిర్లక్ష్యం

**అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్**

**బాధ్యులను సస్పెండ్ చేయాలని ఆదేశాలు**

**ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సంబంధిత అధికారుల**

**నిర్లక్ష్యం తగదని, అలసత్వం చూపే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి( మే 13)**

గద్వాల మండలం తెలుగోనిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంను బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రంలో ఇంచార్జ్ గైర్హాజరు కావడం, మహిళా సంఘాల సభ్యులు లేకపోవడం, రైతులు ఎండలో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తూకాలు, లిఫ్టింగ్ పనులు సరైన పర్యవేక్షణ లేకుండా కొనసాగుతున్నాయని గమనించిన కలెక్టర్ రైతులకు ఇబ్బందులు కలిగితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కేంద్రంలో ఐకేపీ మహిళా సంఘాల స్థానంలో ఇతరులు వ్యవహారాలు నిర్వహించడం గమనించి తీవ్రంగా మందలించారు.మహిళా సంఘాల సభ్యులే కొనుగోలు కేంద్రంలో నిర్వహించాలని స్పష్టం చేశారు. రిజిస్టర్ లు, ఇతర రికార్డులను 15 రోజులుగా సరిగ్గా నమోదు చేయకపోవడాన్ని గమనించిన కలెక్టర్, అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. కేంద్రంలో సరైన నిర్వహణ లేకపోవడం, సిబ్బంది అందుబాటులో లేకపోవడం తీవ్ర నిర్లక్ష్యంగా భావించిన కలెక్టర్ బాధ్యులపై సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రొక్యూర్మెంట్ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని, రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సహించబోమని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో పౌరసరఫల శాఖ మేనేజర్ విమల,గద్వాల తహసిల్దార్ హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం లో వికసించిన అరుదైన 'మే పుష్పం'

**గోదావరిఖని, మే 13:(మీడియా టుడే )**



రామగుండం మండల కేంద్రంలో ప్రకృతి అపురూప దృశ్యాన్ని ఆవిష్కరించింది. ఏడాదికి ఒక్కసారి, కేవలం మే నెలలో మాత్రమే వికసించే అరుదైన 'మే పుష్పం' "ఇంజపురి శంకర్ - శారదా" దంపతుల ఇంటి పెరట్లో పూసి అందరినీ సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తోంది. ఎర్రటి బంతిలా, ఫుట్‌బాల్ సైజులో వికసించిన ఈ పువ్వును చూసేందుకు జనం తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఎర్రటి రంగులో గుండ్రంగా వికసించిన మే ఫ్లవర్. వందలాది సన్నని రేకులతో బంతిలా ఉన్న పువ్వు. పువ్వు చుట్టూ చేరి సెల్ఫీలు దిగుతున్న చిన్నారులు, మహిళలు. ఆకుపచ్చని ఆకుల మధ్యలో అగ్నిగోళంలా మెరిసిపోతున్న పువ్వు. రామగుండం మండల కేంద్రానికి చెందిన శంకర్ శారదా నివాసంలో ఈ అద్భుతం చోటుచేసుకుంది. శాస్త్రీయంగా స్కాడోక్సస్ మల్టీఫ్లోరస్ అని పిలిచే ఈ పువ్వును తెలుగులో 'మే పుష్పం', 'అగ్ని పుష్పం' అని పిలుస్తారు. ఇంగ్లీష్‌లో 'ఫుట్‌బాల్ లిల్లీ', 'బ్లడ్ లిల్లీ'గా పేరుగాంచింది.ఎండలు మండిపోతున్న వేళ, వర్షాకాలం రాకకు సూచికగా ఈ పువ్వు వికసిస్తుందని పెద్దలు చెబుతారు. ఏడాది పొడవునా భూమిలో దుంప రూపంలో నిద్రాణంగా ఉండి, మే నెల రాగానే ముందుగా పువ్వును, ఆ తర్వాత ఆకులను విచ్చుకుంటుంది. ఒక్కసారి వికసిస్తే కేవలం 10 నుంచి 15 రోజులు మాత్రమే ఈ అందం కనువిందు చేస్తుంది. అరుదుగా కనిపించే ఈ పువ్వును చూసేందుకు చుట్టుపక్కల ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

# రేకుల ఇంట్లో ఉండలేకపోతున్నాం ఇల్లు మంజూరు చేయండి

**- కన్నీళ్లతో ప్రభుత్వం అధికారులకు వేసుకుంటున్న పేద కుటుంబం**



**తానూర్ మే 13 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

తానూర్ మండలం ఝరి (బి) గ్రామానికి చెందిన డగే స్వరూప చంద్రకాంత్ పేద కుటుంబానికి చెందిన వారు,రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితి వాళ్ళది రోజు వారి కూలి పని చేస్తూ ముగ్గురు పిల్లలను పోషిస్తున్నారు,వారికి ఉండడానికి సరిగ్గా ఇల్లు కూడా లేదు తడికలతో కట్టిన రేకుల ఇంట్లో నివాసం ఉంటున్నారు,జూన్ నుండి వర్ష కాలం ప్రారంభం అవుతుంది ఏ ఒక్క పెద్దపాటి వర్షం వచ్చిన ఇల్లు మొత్తం కూలిపోయే ప్రమాదం ఉంది,వారు చేసేది ఏమి లేక రేకుల ఇంట్లో పిల్లలతో బిక్కు బిక్కు మంటూ బతుకుతున్నారు ఉండడానికి ఇల్లు కట్టుకుంటాము అని ఇందిరమ్మ పథకంలో ఇల్లు మంజూరు చేయాలని కన్నీళ్లతో కుటుంబ సభ్యులు స్థానిక అధికారులకు వేడుకుంటున్నారు.

# ప్రశ్నపత్రం లీక్ వివాదం నేపథ్యంలో నీట్

**-యూజీ పునఃపరీక్షను త్వరగా నిర్వహించాలని**

**కోదాడ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సోంపంగి అఖిల్ డిమాండ్.**



**కోదాడ, మే 13 (మీడియా టుడే)-:**

ప్రశ్నపత్రం లీక్ అయిందన్న ఆరోపణల నేపథ్యంలో, మే 3, 2026న జరగాల్సిన నీట్-యూజీ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ -- అండర్ గ్రాడ్యుయేట్) 2026 పరీక్షను జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టీఏ) రద్దు చేయడంతో, అత్యంత భద్రత, పారదర్శకతతో త్వరగా తిరిగి పరీక్ష నిర్వహించాలని కోదాడ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సోంపంగి అఖిల్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్‌టిఎ మరియు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ తక్షణమే స్పందించాలని వారు అన్నారు. మెడికల్ కోచింగ్ మాఫియా ఆటల కోసం విద్యార్థులు, తల్లిదండ్రుల కష్టాన్ని బలి చేయకూడదని ఆయన ఆరోపించారు."లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాల తరబడి పగలూ రాత్రీ కష్టపడి చదువుకున్నారు. తల్లిదండ్రులు తమ ఆస్తులు, ఆరోగ్యం, భవిష్యత్తును పణంగా పెట్టారు. కార్పొరేట్ కోచింగ్ మెడికల్ మాఫియా వారిని దారుణంగా మోసం చేసి, ద్రోహం చేసింది. 'గెస్ పేపర్'లో 100-150 ప్రశ్నలను జతపరచడం అనేది ఒక సాధారణ అక్రమం కాదు ఇది సంస్థాగత మెడికల్ మాఫియా యొక్క కుట్ర."మే 3న జరగాల్సిన నీట్ యూజీ 2026 పరీక్షను పూర్తిగా రద్దు చేయాలన్న నిర్ణయాన్ని వారు స్వాగతిస్తున్నారు . అయితే, ఈ రద్దు ఒక్కటే సమస్యకు పరిష్కారం కాదు. కార్పొరేట్ మెడికల్ కోచింగ్ మాఫియా కుంభకోణంపై సీబీఐ (సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) దర్యాప్తు చేయాలి. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. "ఇలాంటి అవకతవకలు మళ్లీ జరగకుండా శాశ్వత నివారణ చర్యలు తీసుకోవాలి. అలాగే, విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు, ప్రభుత్వం వారి ప్రయాణ ఖర్చులను భరించి, పరీక్ష రుసుము నుండి మినహాయింపు ఇవ్వాలి" అని చెప్పారు.

# గీతంలో పాఠశాల విద్యార్థుల కోసం యంగ్ ఎంటర్ ప్రెన్యూర్స్ ప్రోగ్రామ్

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 13 :**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ) 8 నుంచి 12వ తరగతి విద్యార్థుల కోసం మూడు రోజుల యంగ్ ఎంటర్ ప్రెన్యూర్స్ ప్రోగ్రామ్ (వైఎల్పీ) స్టార్టప్ బూట్ క్యాంపును నిర్వహించనుంది. ఈ కార్యక్రమం అనుభవపూర్వక, కార్యాచరణ-ఆధారిత అభ్యాసం ద్వారా యువ అభ్యాసకులలో వ్యవస్థాపక ఆలోచనా విధానం, సృజనాత్మకత, నాయకత్వం, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో పాల్గొనేవారు ఆరు వేల రూపాయలతో పాటు జీఎస్టీని కూడా చెల్లించాల్సి ఉంటుంది. వైఎల్పీ ఒక ప్రాక్టికల్, పూర్తిగా లీనమయ్యే బ్యూట్ క్యాంపు. ఇది విద్యార్థులకు అవకాశాలను గుర్తించడం, వినూత్న ఆలోచనలను అభివృద్ధి చేయడం, స్టార్టప్ వ్యవస్థాపకుల వలె పరిష్కారాలను కనుగొనడంలో సహాయపడటం ద్వారా, వారికి వ్యవస్థాపకత యొక్క ప్రాథమిక అంశాలను పరిచయం చేస్తుంది. సాంప్రదాయ తరగతి గది అభ్యాసానికి భిన్నంగా, ఈ కార్యక్రమం బృంద ఆధారితమైన, ముఖాముఖిగా కొనసాగి, ఆచరణాత్మక అనుభవంపై దృష్టి పెడుతుంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచంలో వ్యవస్థాపక నైపుణ్యాల ప్రాముఖ్యతను చాటిచెబుతూ, భవిష్యత్ విజయానికి విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, భావప్రకటన, దృఢత్వం, ఆవిష్కరణ వంటి లక్షణాలు అత్యవసరం అయ్యాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రారంభ దశలోనే ఆయా నైపుణ్యాలను సమకూర్చి, వారిని ఆత్మవిశ్వాసం కలిగిన నాయకులుగా, మార్పు తీసుకువచ్చే వారిగా తీర్చిదిద్దేలా రూపొందించారు. ఈ మూడు రోజుల బ్యూట్ క్యాంపులో వ్యవస్థాపక మనస్తత్వం, అవకాశాలను గుర్తించడం, డిజైన్ థింకింగ్, వ్యాపార నమూనాలు, వినియోగదారులను అర్థం చేసుకోవడం, స్టార్టప్ ఆలోచనను అభివృద్ధి చేయడం, కథ చెప్పడం, ప్రజెంటేషన్ నైపుణ్యాలు, పిచింగ్ టెక్నిక్ లను వివరించే ఒక క్రమబద్ధమైన పాఠ్యప్రణాళికతో సాగనుంది. తొలి రోజున, విద్యార్థులు వ్యవస్థాపక మనస్తత్వం, వాస్తవ ప్రపంచ సమస్యలను గుర్తించడం, డిజైన్ థింకింగ్, బృంద ఏర్పాటు, ఆలోచనల మథనం వంటి అంశాలపై జరిగే సెషన్ల ద్వారా 'వ్యవస్థాపకుడిగా యోచించడం' నేర్చుకుంటారు. 'మీ ఆలోచనను రూపొందించుకోండి' శీర్షికన జరిగే రెండవ రోజు సెషన్, వ్యాపార నమూ నాలను అర్థం చేసుకోవడం, వినియో గదారుల అవసరాలు, స్టార్టప్ ఆలోచనలను మెరుగుపరచడం, ఒక సరళమైన స్టార్టప్ కాన్వాస్ ను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుంది. ఇక మూడవ రోజు, 'ఆత్మవిశ్వాసంతో ఏర్పాటు చేయండి' అనే కార్యక్రమంలో పాల్గొనేవారికి కథ చెప్పడం, ప్రజెంటేషన్ నైపుణ్యాలు, ప్రశ్నలను ఎదుర్కోవడం, 'షార్క్ ట్యాంక్'-శైలి పిచ్ సెషన్లో ఒక ప్యానెల్ ముందు తమ స్టార్టప్ ఆలోచనలను ప్రదర్శించడం వంటి అంశాలలో శిక్షణ ఇస్తారు. ఈ కార్యక్రమం ముగిసేనాటికి, ఇందులో పాల్గొనేవారు వ్యవస్థాపక మనస్తత్వం, మెరుగైన విమర్శనాత్మక ఆలోచనా సామర్థ్యాలు, జట్టు కృషి, సహకార నైపుణ్యాలు, బహిరంగ ప్రసంగంలో ఆత్మవిశ్వాసం, ఇంకా బూట్ క్యాంప్ సమయంలో అభివృద్ధి చేసిన ఒక క్రమబద్ధమైన స్టార్టప్ ఆలోచనను పొందుతారు. అలాగే దీనిని విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులు గీతం వీడీసీని నుంచి ఒక ధ్రువీకరణ పత్రాన్ని కూడా అందుకుంటారు. స్టార్టప్ లు, ఆవిష్కరణలు, వ్యాపారం, సృజనాత్మక సమస్య పరిష్కారం, నాయకత్వం, భావప్రకటనా నైపుణ్యాలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపకరిస్తుంది. అంతే కాకుండా, ఇది యువ అభ్యాసకులకు విశ్వవిద్యాలయ ప్రాంగణ జీవితంపై విలువైన అవగాహనను, గీతం వీడీసీతో అనుబంధం ఉన్న నిపుణుల నుంచి మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. మరిన్ని వివరాల కోసం వీడీసీ ఉప సంచాలకుడు మహేష్ వారియర్ o91 9036217587ను సంప్రదించవచ్చు.

# జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**త్వరలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు సన్మానం**

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**




**జిన్నారం / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 13 :**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ విద్యారంగంలో చేపట్టిన సంస్కరణల మూలంగా నేడు అద్భుత ఫలితాలు సాధిస్తున్నాయని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యా వారోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్, ఇంటరాక్టు డిజిటల్ ప్యానెల్స్ ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యారంగానికి దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలు అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నాయని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. దీని మూలంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. డిగ్రీ, పీజీ, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో ప్రముఖ కార్పొరేట్ కంపెనీలతో క్యాంపస్ ఇంటర్వ్యూలు ఏర్పాటు చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రుల ఆశలు వమ్ము చేయకుండా లక్ష్యంతో చదివి ఉన్నత విజయాలు సాధించాలని విజ్ఞప్తి చేశారు. జిన్నారం జూనియర్ కళాశాల రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని సూచించారు. కళాశాల అభివృద్ధి కోసం మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని సంబందిత అధికారులు ఆదేశించారు. కళాశాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. అతి త్వరలో నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, గడ్డపోతారం మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణకుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 13 :**

ప్రభుత్వాసుపత్రికి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు, ఒపీ, ఐపి తదితర రిజిస్టర్లను పరిశీలించారు. వైద్య సిబ్బంది వివరాలు, ఖాళీల సంఖ్య, చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య రోజువారి ఐపి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ల్యాబ్, డ్రెస్సింగ్ రూమ్,మహిళా, పురుషుల వార్డులు పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మానవీయత చూపాలని అన్నారు. వారికి మెరుగైన వైద్య సేవ అందించాలని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గర్భిణీలు క్రమం తప్పకుండా టీకాలు తీసుకునేలా చూడాలని, సాధారణ ప్రసవాలకు వారిని మానసికంగా సంసిద్ధం చేయాలని అన్నారు. ఆస్పత్రిలో ఉన్న అన్ని సౌకర్యాలు, వసతులను వినియోగించాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది వివరాలు ఇవ్వాలని తెలిపారు. శానిటేషన్ సిబ్బందికి అవసరమైన రక్షణ కవచాలు అందించాలని సూచించారు . అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ వెంకటరెడ్డి,మెడికల్ ఆఫీసర్ సంపత్ రెడ్డి ఉన్నారు.

## బక్రీద్ పండుగ నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్

నిజామాబాద్ జిల్లా నుండి పోలీస్ కమిషనర్ కాన్ఫరెన్స్



**నిజామాబాదు, మే 13 (మీడియా టుడే ప్రతినిధి):**
రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించిన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) ఆనంద్, నేడు జిల్లా స్థాయి పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని కమిషనరేట్లు, జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, అదనపు డీసీపీలు, ఏసీపీలు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో, పరస్పర సహకారంతో జరుపుకునేలా పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రార్థనా స్థలాలు , ఈద్గాలు , మసీదులు , ప్రధాన రహదారులు , మార్కెట్ ప్రాంతాలు , జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పండుగ రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి, వాహన రాకపోకలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఈద్గాల వద్ద పార్కింగ్ ఏర్పాట్లు , ట్రాఫిక్ మళ్లింపులు , అత్యవసర సేవలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఎలాంటి అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు లేదా వదంతులు వ్యాప్తి చెందకుండా సైబర్ మానిటరింగ్‌ను మరింత బలోపేతం చేయాలని డిజిపి ఆదేశించారు. ఎలాంటి అనుమానాస్పద సమాచారం వచ్చిన వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అంతేకాకుండా మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులతో ముందస్తుగా సమావేశాలు నిర్వహించి సామరస్య వాతావరణం నెలకొల్పాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సున్నిత ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, డ్రోన్ కెమెరాలు , సీసీ కెమెరాల పర్యవేక్షణతో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని పేర్కొన్నారు. అన్ని చెక్‌పోస్టులలో 24/7 సిబ్బంది విధులు నిర్వహించాలని, పోలీస్ సిబ్బంది , మునిసిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు అందరితో కో-ఆర్డినేషన్ పద్ధతిలో విధులు నిర్వహించాలని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల సాతాపూర్ వద్ద జరిగేటటువంటి పశువుల సంతలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పండుగ విధుల్లో పాల్గొనే పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఎక్కడైనా చిన్న ఘటన జరిగినా వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని డిజిపి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా బక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో నిజామాబాద్ జిల్లా నుండి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు డీసీపీ అడ్మిన్ శుభం ప్రకాష్ , అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ ) కిరణ్ కుమార్ , జాయింట్ డైరెక్టర్ అనిమల్ హస్బెండ్ డిపార్ట్మెంట్ గంగాధర్ , ఆర్మూర్ డి.ఏ.ఓ అచ్యుత్ రెడ్డి , నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , ట్రాఫిక్ ఏసీపి లు ప్రకాష్ , వెంకటేశ్వర్ రెడ్డి , శ్రీనివాస్ , మస్తాన్ అలీ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం

-ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్.



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక గత పది సంవత్సరాల్లో 89 రకాల పరీక్ష పేపర్లు లీక్ అవ్వడం ప్రపంచ చరిత్రలోనే ఆశ్చర్యకర విషయమని భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఇటువంటి చేతకాని ప్రధానమంత్రిని భారతదేశం ఎప్పుడు చూడలేదని యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ అన్నారు, 22 లక్షల మంది విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం వ్రాసుకున్న నీట్ పరీక్ష పత్రం లీక్ అవ్వడాన్ని నిరసిస్తూ, కేంద్ర ప్రభుత్వ చేతకానితనం వల్లనే దేశంలో ఇటువంటి పరిణామాలు జరుగుతున్నాయని, తక్షణం ప్రధానమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం లోని స్థానిక జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం కూడలి వద్ద ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో స్టేట్ సెక్రటరీ అంజనీ, యాసిన్, బెజ్జం బాల గంగాధర్, నెల్లూరి ఉపేందర్, కొండూరి హృదయ్ కిరణ్, బెల్లం సాయి తేజ, అంబటి ఈశ్వర్, రాజేష్, సన్నీ, యడ్లపల్లి తరుణ్, యశ్వంత్, ఖాదర్ బాబా, చల్లగొండ్ల సాయి తేజ, మల్లెల గాంధీ, సంపత్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యానగర్‌లో అక్రమ నిర్మాణాల జోరు

- ట్రాఫిక్ కు కారణమవుతున్న బాహుళ అంతస్థుల షాపింగ్ కాంప్లెక్సులు

- నేషనల్ హైవే పక్కనే అనుమతులు లేని నిర్మాణాలు. - అక్రమ నిర్మాణాలపై అధికారుల మౌనం ఎందుకు?



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే13(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో నేషనల్ హైవే రోడ్డుకు ఆనుకొని అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు వేగంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా షాపి ంగ్ కాంప్లెక్సులు, బహుళ అంత స్తుల భవనాలు పార్కింగ్ సదుపాయం లేకుండానే నిర్మిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్మాణాల కోసం రోడ్లపైనే ఇసుక, నిర్మాణ సామగ్రి పోసి పనులు నిర్వహిస్తున్నా, అధికారులు చూస్తూ మౌనం పాటించడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అనుమతులు లేకుండానే నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ వాటిని అడ్డుకోవాల్సిన అధికారులు స్పందించకపోవడం విమర్శలకు దారితీస్తోంది. మరోవైపు పార్కింగ్ స్థలం లేక షాపింగ్ కాంప్లెక్సులకు వచ్చే వాహనదారులు రోడ్లపైనే వాహనాలు నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో ట్రాఫిక్ సమస్యలు పెరగడంతో పాటు వాహనదారులు చలానాల భారాన్ని మోయాల్సి వస్తోంది. అక్రమ నిర్మాణాలను ఆపరు... కానీ రోడ్డు మీద పార్కింగ్ చేశారని వాహనదారులకు చలానాలు మాత్రం వేస్తారు అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్కింగ్ స్థలం లేకుండా నిర్మాణాలకు అనుమతులు ఎలా మంజూరవుతున్నాయి? అసలు అనుమతులు ఉన్నాయా? అనే ప్రశ్నలు స్థానికుల్లో చర్చనీయాంశంగా మారాయి. రాబోయే రోజుల్లో ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లను ఆక్రమిస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పార్కింగ్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా? లేక ప్రమాదాలు జరిగిన తర్వాతే మేల్కొంటారా? అన్నది ఇప్పుడు స్థానికుల్లో ప్రధాన చర్చగా మారింది.

# సిరి సీడ్స్ ఆధ్వర్యంలో 2288 స్టార్ రైతు క్షేత్ర ప్రదర్శన

**గజ్వేల్ మే 13 మీడియా టు డే :**
గజ్వేల్ మండలం క్యాసరం గ్రామంలో సిరి సీడ్స్ ఆధ్వర్యంలో 2288 స్టార్ రైతు ప్రదర్శన క్షేత్రం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రైతు బాలకృష్ణ రెడ్డి పొలంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు 200 మంది రైతులు హాజరై పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి సిరి సీడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్ రెడ్డి సౌత్ జోనల్ మేనేజర్ అశోక్ కుమార్ హాజరై రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి పంట విశేషాలను వివరించారు. అలాగే ఉమ్మడి మెదక్ జిల్లా ఏరియా మేనేజర్ ఆంజనేయులు బృందం పాల్గొన్నారు. 2288 స్టార్ హైబ్రిడ్ పంటలో అద్భుతమైన మొక్క పెరుగుదల సమానమైన కంకి నిర్మాణం అధిక గింజ నాణ్యత బలమైన కాండం అధిక దిగుబడి సామర్థ్యం రైతులను ఎంతోఆకట్టుకున్నాయి. పంటను పరిశీలించిన రైతులు 2288 స్టార్ హైబ్రిడ్ పనితీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తూ రాబోయే సీజన్‌లో పెద్ద ఎత్తున సాగు చేస్తామని తెలిపారు. సిరి సీడ్స్ సంస్థ 2001లో స్థాపించబడి, 2026 నాటికి



విజయవంతంగా 25 వసంతాలు పూర్తి చేసుకొని రజతోత్సవాలను ఘనంగా జరుపుకుంటోంది. నాణ్యమైన విత్తనాలు రైతు నమ్మకం అధిక దిగుబడే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సిరి సీడ్స్ నేడు రైతుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని తెలియజేశారు.

# మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు ప్రత్యేక సమావేశం

### ఎక్స్ అఫిషియో సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్





**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 13 :**
హుస్నాబాద్ మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ , చైర్మన్ దండి లక్ష్మీ,వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ లుమున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు ఓటింగ్ నిర్వహించిన కమిషనర్ మల్లికార్జున్. జనరల్ కేటగిరీ లో కో ఆప్షన్ సభ్యులుగా పున్న లావణ్య, భూక్యా సరోజన ఎన్నిక. మైనార్టీ విభాగంలో కో ఆప్షన్ సభ్యుడిగా మహమ్మద్ హసన్ లాల్ ఎన్నిక. భిన్నాభిప్రాయాల దృశ్య పెండింగ్ లో మరొక కో ఆప్షన్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన పున్న లావణ్య,భూక్యా సరోజన,మహమ్మద్ హసన్ లు ప్రమాణ స్వీకారం చేయించిన మున్సిపల్ కమిషన్ మల్లికార్జున్. కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన పున్న లావణ్య,భూక్యా సరోజ,మహమ్మద్ హసన్ లను అభినందించి సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నూతనంగా కొ ఆప్షన్ ఎన్నిక చేసుకోవడం జరిగిందిఒకటి ఖాళీగా ఉంది భిన్నాభిప్రాయాలు ఉన్నాయి ఏకాభిప్రాయం కోసం చేస్తున్నకొత్తగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యుల హుస్నాబాద్ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలి. నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకుపోతాం20 మంది కౌన్సిలర్ సభ్యులకు ధన్యవాదాలు అని తెలిపారు.

# బక్రీద్ పండుగ సందర్భముగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డి జిపి సి.వి. ఆనంద్

చెక్‌పోస్టులు, సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా - శాంతిభద్రతలపై జిల్లా అధికారులకు కీలక ఆదేశాలు.

జోగులాంబ గద్వాల జిల్లా నుండి పాల్గొన్న జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 13)**
రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ,సామాజిక సామరస్య వాతావరణం నెలకొల్పే అంశాలపై తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) శ్రీ సి.వి. ఆనంద్, ఐపీఎస్., బుధవారం జిల్లా స్థాయి పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రంలోని అన్ని కమిషనరేట్లు,జిల్లాల నుండి ఎస్పీలు,పోలీస్ కమిషనర్లు,అదనపు డీసీపీ లు,ఏసీపీ లు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు జోగులాంబ గద్వాల జిల్లా నుండి జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ పాల్గొని జిల్లాలో తీసుకున్న చర్యల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా డిజిపి సి.వి. ఆనంద్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో,పరస్పర సహకారంతో జరుపుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈద్గాలు, మసీదులు, ప్రార్థనా స్థలాలు, మార్కెట్ ప్రాంతాలు, ప్రధాన రహదారులు జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఎలాంటి వదంతులు,అసత్య ప్రచారాలు,రెచ్చగొట్టే పోస్టులు వ్యాప్తి చెందకుండా సైబర్ మానిటరింగ్‌ను మరింత బలోపేతం చేయాలని డిజిపి స్పష్టం చేశారు. అనుమానాస్పద సమాచారం గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు తెలియజే యాలని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మత పెద్దలు,ప్రజా ప్రతినిధులు,శాంతి కమిటీ సభ్యులతో



ముందస్తు సమావేశాలు నిర్వహించి సామరస్య వాతావరణం నెలకొల్పాలని,సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల పర్యవేక్షణతో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని పేర్కొన్నారు. అన్ని చెక్‌పోస్టులలో 24/7 పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, పోలీస్,రెవెన్యూ,మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పండుగ విధుల్లో పాల్గొనే సిబ్బంది ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవ హరించాలని ఎక్కడైనా చిన్న ఘటన జరిగినా వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. శంకర్, డీఎస్పీ వై. మొగిలయ్య,అలంపూర్ -- గద్వాల సర్కిల్ అధికారులు, రెవెన్యూ, వెటర్నరీ, మున్సిపల్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు అందుకున్న రత్నకుమారి

- కరోనా మహమ్మారి సమయంలో పేదలకు అందించిన సేవలే

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే13(మీడియా టుడే):**
ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి సమయంలో తనకు ఏమైనా పరవాలేదు అనుకోని వేలాదిమంది ప్రజలకు తన వంతు కర్తవ్యం గా భావించి సేవలు అందించిన కరిశ రత్నకుమారి కి దళిత రత్న అవార్డు ప్రధానం చేయడం జరిగింది. మంగళవారం అంబేద్కర్ సంఘాల జాతీయ లీగల్ అడ్వైజర్ దాసరి చెన్నకేశవులు చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు. సేవే లక్ష్యం అనుకొని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తన వంతు కర్తవ్యం గా సేవలందిస్తూ సమాజానికి చేయూతనిస్తూ సామాజిక చైతన్యం కోసం, సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచిన రత్నకుమారి . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా



సమాజసేవ లక్ష్యంగా పనిచేసిన కొంతమందిని దళిత రత్న అవార్డును ఎంపిక చేయడం జరిగింది. ఈ క్రమంలోనే సిపిఐ పార్టీకి అనుబంధంగా ఉన్న యన్, యవ్,ఐ,డబ్లూ మహిళా సమాఖ్య నాయకురాలుగా పనిచేస్తూ ఎంతోమంది బడుగు బలహీన వర్గాల ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందించిన రత్నకుమారికి దళిత రత్న అవార్డు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ దళిత రత్న అవార్డుకు తనను ఎంపిక చేయడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని పేర్కొంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాల మహానాడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీతో విద్యార్థుల భవిష్యత్తును బుగ్గిపాలు చేస్తున్న బిజెపి సర్కార్

**నిర్మల్ మే 13 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



నీట్ 2026 పరీక్ష నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం బిజెపి ఘోరంగా విఫలమైందని, పేపర్ లీకేజీల వల్ల 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలు అంధకారంలో పడ్డాయని చీూఖ× నిర్మల్ జిల్లా నాయకుడు ప్రతీక్ వాఘ్మారే తీవ్రంగా ధ్వజమెత్తారు. పేపర్ లీక్ మాఫియా దేశాన్ని ఏలుతుంటే ఎన్టీఏ కేంద్ర ప్రభుత్వం చోద్యం చూడటం సిగ్గుచేటు అని వాట్సాప్‌లో పేపర్లు దొరుకుతున్నా ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. విద్యా వ్యవస్థ విచ్ఛిన్నం పారదర్శకత లేని పరీక్షల వల్ల ప్రతిభావం తులైన విద్యార్థులకు అన్యాయం జరుగుతోందాని బిజెపి పాలనలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని విమర్శించారు వెంటనే డిమాండ్లువైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేసివిద్యార్థులపై పైసా భారం పడకుండా తక్షణమే ఉచితంగా తిరిగి నిట్ పరీక్ష నిర్వహించాలి కోరారు. అక్రమాలకు పాల్పడిన అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టీ జైలుకు పంపాలనినీట్ విధానాన్ని రద్దు చేసి, పాత పద్ధతిలోనే రాష్ట్రాలకే ప్రవేశ పరీక్షల బాధ్యత అప్పగించాలని అన్నారు. ప్రభుత్వం దిగిరాకపోతే విద్యార్థుల తరపున చీూఖ× ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## ఉచిత క్రికెట్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

**క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయి**

**యువత డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

**గజ్వేల్ సీఐ రవికుమార్**




**గజ్వేల్ మీడియా టు డే మే 13:**
క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని క్రికెట్ వంటి జట్టు క్రీడలు ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని గజ్వేల్ సీఐ రవికుమార్ అన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలోని ఐఓసీ మైదానంలో నిర్వహిస్తున్న ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరానికి గజ్వేల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్ కార్యదర్శి బాకీ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నెల రోజుల పాటు కొనసాగే ఈ శిబిరంలో ఆసక్తి గల యువ క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. సీఐ రవికుమార్ మాట్లాడుతూ ఇటీవలి కాలంలో యువత మొబైల్ ఫోన్లకు అధికంగా అలవాటు పడి అనారోగ్యాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లల్లో ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పిస్తూ క్రీడల పట్ల ఆసక్తి పెంచాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, భవిష్యత్తులో మంచి క్రికెట్ క్రీడాకారులను తయారు చేయాలనే ఉద్దేశంతో హరిప్రసాద్ బాకీ స్వామి ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నారని అభినందించారు. గజ్వేల్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే యువత డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రీడలపై ఆసక్తి పెంచుకుని ఆరోగ్యంతో పాటు భవిష్యత్తును కూడా కాపాడుకోవాలని సూచించారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్

**ఎఫ్.ఐ. ఆర్ నుండి చార్జిషీట్ వరకు ప్రతి అంశం పారదర్శకంగా ఉండాలి.**

**బాధితులకు సకాలంలో న్యాయం జరిగే విధంగా చూడడమే మన ప్రధాన బాధ్యత.**

**వేగంగా, పారదర్శకంగా కేసుల విచారణ జరగాలి.**



మీడియా టుడే, తేదీ: 13/05/2026నాగర్ కర్నూల్ జిల్లా. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ , జిల్లాలో నేరాల నమోదు, పెండింగ్ కేసులు, కోర్ట్ మానిటరింగ్, డయల్ 100 కాల్స్, సీసీ కెమెరాల ఇన్స్టాలేషన్, ప్రజా ఫిర్యాదులపై స్పందన, సైబర్ క్రైమ్ కేసులలో బాధితులకు నగదు రిఫండ్, దొంగతనం కేసులలో డిటెక్షన్, మర్డర్, అనుమానాస్పద మృతి కేసులలో డిటెక్షన్ మొదలైన అంశాలు సమీక్షించారు. సైబర్ మోసాలపై, మహిళా భద్రత పై నిరంతరం ప్రజల్లో అవగాహన వచ్చే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని. పెండింగ్ కేసులు లేకుండా వేగంగా దర్యాప్తు చేయాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని పాత నేరస్తులు, రౌడీ షీటర్ల పై నిఘా ఉంచి నిరంతరం తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, డీఎస్పీలు సాయి వెంకట్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్, శ్రీనివాసులు, సిఐలు మరియు ఎస్ఐలు స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీక్ కి నిరసనగా నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దహనం

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే మే 13:**



పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి మరియు తెలంగాణ యువజన కాంగ్రెస్ శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు నీట్ లి పేపర్ లీక్ ను నిరసిస్తూ పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొడకండ్లమండల కేంద్రంలో లినరేంద్ర మోడీ, దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో 89 సార్లు పేపర్ లీక్ అవ్వడం దారుణం అని, ఈ పేపర్ లీక్ వల్ల దాదాపు 22 లక్షల విద్యార్థుల భవిష్యతు ప్రమాదంలో పడిందని, ఇప్పటికీ అయినా ప్రజలు ఆలోచించి ఒక చదువుకున్న వ్యక్తి అన్ని వర్గాలను సమానంగా చూసే రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ , కొడకండ్ల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ యాదవ్ కొడకండ్ల మండలం అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ , కొడకండ్ల సర్పంచ్ దూలం మమతా సతీష్ కొడకండ్ల టౌన్ అధ్యక్షులు రవీందర్ , పసునూరి మధు సునీల్ రెడ్డి, వీర్య నాయక్, వెన్నం శ్రీను , కడగుట్ట తండా సర్పంచ్ యాకుబ్ నాయక్ , హాక్యతండ సర్పంచ్ బొందమ్మ చంద్రు నాయక్ , ఏఎంసి డైరెక్టర్ల దేశ గాని నాగరాజు, పెదబాయి తండా ఉపసర్పంచ్ వాంకుడోత్ మంగు నాయక్ , లక్ష్మక్క పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు నామాల ఉదయ్ కుమార్, ఎడెల్లి సోమశేఖర్ ,యువజన కాంగ్రెస్ గ్రామాల అధ్యక్షులు గుగులోత్ సతీష్, అజయ్, రవీందర్, యువజన నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## మిల్లర్లు తాలు తడక పేరుతో దోపిడీకి గురించే ఏం మాత్రం సహించేది లేదు

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే13:**
జిల్లాలోని రైస్ మిల్లులలో తాలు, తడక పేరుతో రైతులను దోపిడీకి గురిచేస్తే ఎంతమాత్రం సహించేదిలేదని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మిల్లర్లను హెచ్చరించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ధాన్యం, మక్కలు కొనుగోలుపై రెవిన్యూ, పౌరసరఫరాలు, పౌరసరఫరాల సంస్థ, వ్యవసాయ, మార్కెటింగ్ రవాణ, డిఆర్డిఓ, సహకార, పంచాయతీరాజ్, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుకు ట్రక్ షీట్ ఇవ్వకపోవడం పట్ల రైతుల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ 30 రోజులు దాన్యం,మక్కల కొనుగోలులో చాలా ప్రతిష్టాత్మమని ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుందని తెలిపారు. సమావేశాల్లో మాట్లాడుకున్నది క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంటా వేసిన తదుపరి రైతుకి ఏమి సంబంధమని, ట్రక్ షీట్ జారీ చేయకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని, దాని వల్ల రైతుల ఇబ్బందులకు గురి గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఫల్యం జరుగుతుందని అందుకు ఆయా శాఖల అధికారులు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. తాలు పేరుతో అబద్ధాలు ఆడొద్దని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీస్ వ్యవసాయ శాఖ అధికారులతో వరి కోత యంత్రాల యజమానులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. తాలు, తరుగులు తీయొద్దని మిల్లర్లుకు పలుమార్లు చెబుతున్నప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వహిస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. మీ సమస్యలు ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం కానీ రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే ఎంత మాత్రం ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రంలో కాంటా వేసిన తదుపరి కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, మిల్లర్లదే బాధ్యతని కాంటా అయ్యేంత వరకు మాత్రమే రైతు బాధ్యతని తెలిపారు. అకాల వర్షాలకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారనితెలిపారు. రైతులను ఎందుకు ఇబ్బందులు గురి చేస్తున్నారని అని ప్రశ్నించారు. ఇది రైతు చేసిన పాపమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదాము, రవాణా, కాంటా సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆయన ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. లిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ" మాట్లాడుతూ రవాణాలో ఇబ్బందులు కల్పిస్తే ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రవాణాలో ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఇదే చివరి వార్నింగ్ అని హెచ్చరించారు. రైతులకు 48 గంటల్లో నగదు జమ చేసేందుకు కొనుగోలు జరిగిన వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని తెలిపారు. రైస్ మిల్లులు వద్ద దాన్యం దిగుమతి పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి తనకు నివేదిక అందజేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంతకుమారి, పౌరసరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు,వ్యవసాయ అధికారి బాబూరావు,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, రవాణాశాఖ అధికారి మహమ్మద్ సంధాని,డిఆర్డిఓ బాలకృష్ణ, సహకార అధికారివాలియా నాయక్,డిపిఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## హైద్రాబాద్ పబ్లిక్ స్కూలులో యస్.సి. విద్యార్థులకు అవకాశము

**-జి జ్యోతి ఉపసంచాలకులు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఖమ్మం.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**
హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్స్, రామాంతపూర్ మరియు బేగంపేట పాఠశాలలందు 2026-27 విద్యా సంవత్సరములో మొదటి తరగతి నందు ప్రవేశం కొరకు కమిషనర్, షెడ్యూల్డు కులాల అభివృద్ధిశాఖ, తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ వారు ప్రవేశ ప్రకటన ఇవ్వటం జరిగింది. మొదటి తరగతి యందు ప్రవేశము కొరకు రిజిస్ట్రేషన్ గురించివయస్సు నిర్దేశము 1-06-2019 నుండి 31-05-2020 మధ్య జన్మించి ఉండవలెను. దరఖాస్తు సమర్పించవలసిన ఆఖరు తేది 29-05-2026 (సాయంత్రం 5 గంటల వరకు) యస్.సి. అభివృద్ధిశాఖ, ఎస్ - 34, ఐ.డి.ఒ.సి. ఖమ్మం కార్యాలయము. (కొత్త కలెక్టరేట్, వెంకటాయపాలెం)ా హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్, రామాంతపూర్ మరియు బేగంపేట స్కూలు వారు యస్.సి. విద్యార్థులకు జిల్లాకు 2 సీట్లకు (రామాంతపూర్ 1 సీటు, బేగంపేట 1 సీటు) దరఖాస్తు చేసుకొనుటకు అవకాశము కల్పించినారు మరియు ఒకే కుటుంబము నుంచి ఇద్దరు పిల్లలు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశము కల్పించినారు. ఈ సందర్భముగా కమిషనర్, షెడ్యూల్డు కులాల అభివృద్ధిశాఖ, హైదరాబాద్ వారు ఈ క్రింది విధముగా తెల్పినారు. బయోడేటా ఫారముతో సంబంధిత ధృవీకరణ పత్రములతో పూర్తిచేసిన దరఖాస్తులు ఉపసంచాలకులు, షెడ్యూల్డు కులాల అభివృద్ధిశాఖ, నూతన కలెక్టరేట్ భవనం (ఐ.డి.ఒ.సి. - యస్. 34), ఖమ్మం నందు సమర్పించుటకు చివరి తేది. 29-05-2026 సాయంత్రం 5 గంటలలోపు నిర్ణయించినారు. బయోడేటా దరఖాస్తుతో జతపర్చవలసిన ధృవపత్రములు1) నేటివిటి (సంబంధిత తహశీల్దారుచే జారీ చేయబడినది)2) పుట్టిన తేది (సంబంధిత మండల తహశీల్దారుచే లేదా మున్సిపల్ కార్పోరేషన్ లేదా మున్సిపల్ బోర్డు వారిచే జారీ చేయబడినది)3) ఆదాయం (తల్లి దండ్రుల కుటుంబ వార్షికాదాయము రూరల్ వారికి రూ. 1,50,000/- మరియు రూ. 2,00,000-00 అర్బన్ వారికి మించరాదు. మరియు ఆదాయ ధృవీకరణ పత్రము మీ-సేవ ద్వారా జారీ చేయబడినది. 4) కులము (కుల ధృవీకరణ పత్రము మీ- సేవ ద్వారా జారీచేయబడినది)5) రేషన్ కార్డు మరియు ఆధార్ కార్డు జిరాక్సు కాపీని జతపర్చవలెను. పైన సూచించిన ధృవపత్రములు ఒరిజినల్ సర్టిఫికెట్లతో దరఖాస్తు ఫారములను సమర్పించవలెన ౹అర్హత గల దరఖాస్తుల సంఖ్య (2) అంతకంటే లోపు అందిన ఎడల లాటరీ పద్ధతి లేకుండా నేరుగా కమిషనర్, షెడ్యూల్డు కులాల అభివృద్ధిశాఖ, హైదరాబాద్ వారికి సమర్పించుట జరుగును. అర్హత గల దరఖాస్తు సంఖ్య (2) అంత కంటే ఎక్కువ వచ్చిన ఎడల ది. 01-06-2026 న సాయంత్రం 3 గంటలకు నూతన కలెక్టరేట్ భవనం, ఖమ్మం నందు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేసి కమిషనర్, షెడ్యూల్డు కులాల అభివృద్ధిశాఖ, హైద్రాబాద్ వారికి సమర్పించుట జరుగును. విద్యార్థుల బయోడేటా ఫారముతో సమర్పించిన దరఖాస్తులకు పైన తెలుపబడిన ధృవపత్రములు ఒరిజినల్ సర్టిఫికెట్లతో జతపర్చి సమర్పించవలెను. లేని యెడల అట్టి దరఖాస్తులు స్వీకరించబడవు మరియు రికమెండ్ చేయబడవు. నేరుగా హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్, రామాంతపూర్/బేగంపేట స్కూల్స్ నందు అప్లయ్ చేసుకొనే విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం వారు ఇచ్చు ఉపకారవేతనములకు (స్కాలర్షిప్లకు) అర్హులు కారు.



## మొక్కజొన్న నిల్వకు అధిక సామర్థ్యం గల గోదాలను సిద్ధం చేయండి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ -కొనుగోలు కేంద్రాల నుంచి ముమ్మరంగా మొక్కజొన్న తరలింపు చేపట్టాలి.**

**తగినంత హమాలీలను ఏర్పాటు చేసి నిల్వ ప్రక్రియ వేగవంతం చేయాలి.**

**-ఇతర జిల్లాల గోదాంలలో మొక్కజొన్న నిల్వ ఏర్పాట్లపై ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు.**

**-ఖమ్మం త్రీ టౌన్ లోని వ్యవసాయ మార్కెట్ నందు మొక్కజొన్న పంట రవాణా నిల్వల ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**
జిల్లాలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్న నిల్వ కోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న గోదాములకు అదనంగా సామర్థ్యం గల గోదాంలను సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం త్రీ టౌన్ లోని వ్యవసాయ మార్కెట్ నందు మొక్కజొన్న నిల్వల ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగొలు కేంద్రాల నుండి కొనుగొలు చేసిన మొక్కజొన్న గోదాములకు తరలింపు రవాణా ను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి పరిశీలించారు. మిర్చి, పత్తి మార్కెట్ లలో మొక్కజొన్న నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న సదుపాయాలకు అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుంచి గోదాంకు ముమ్మరంగా తరలింపు చేపట్టాలని తెలిపారు. నిల్వ ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా తగినంత హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోలు, రవాణా, నిల్వ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. గోదాముల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించి నిల్వ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. హమాలీల సంఖ్యను పెంచి లారీల అన్‌లోడింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. లారీలు వచ్చిన వెంటనే మొక్కజొన్న దించుకునేలా సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ స్టోరేజ్ గోదాములను గుర్తించి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. ల్వ సామర్థ్యాన్ని పెంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని,మొక్కజొన్న నిల్వ, రవాణా ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీం, సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రుపాలెం తాసిల్దార్ సునీత ఎలిజిబెత్



**మీడియా టుడే ఎర్రుపాలెం:**
ఎర్రుపాలెం మండలం నూతన తాసిల్దారుగా కే సునీత ఎలిజిబెత్ బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. అధికారుల ఆదేశాల మేరకు ఖమ్మం కలెక్టరేట్ నుండి ఎర్రుపాలెం తాసిల్దారుగా ఆమె బాధ్యతలు చేపట్టారు. తాసిల్దార్ కార్యాలయం అధికారులు, సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన ప్రగతిని సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు స్వరవు చూపుతానని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రవి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పల్లె అభివృద్ధే లక్ష్యం

## ఎమ్మెల్యే కూనంనేని - కోటి వ్యయంతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే13(మీడియా టుడే):**
కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సుజాతనగర్ మండలం, సర్వారం గ్రామపంచాయతీ పరిధిలోని కంకరమిల్లు నుంచి గోపతండా వరకు రూ కోటి వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడితేనే ఆర్థికాభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు. తన నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బీటీ, సీసీ రోడ్ల సౌకర్యం కల్పించాలన్నదే తన లక్ష్యమని, అందుకోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు.అలాగే రోడ్డు నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సహకార సంఘం అధ్యక్షులు హనుమంతరావు, ఎంపీడీవో భారతి, తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, పి ఆర్ డిఈ నాగేందర్, ఎంపీఓ శ్రీనివాస్, ఏఓ నర్మదా, ట్రాన్స్కో ఏఈ కిషన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లెనిన్ నాగేందర్, సర్పంచులు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో- మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



**మహబూబ్‌నగర్, మే13(మీడియా టుడే):-**
మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండ మండల పరిధిలోని లింగాల్ చేడ్ గ్రామానికి చెందిన పర్శమోని మొగులయ్య ఆహ్వానం మేరకు జడ్చర్ల జిల్లా మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ విచ్చేసి నవ వధూవరులను చిరంజీవి కర్ణాకర్, జ్యోతి లను పిల్లాపాపలతో కలకాలం సంతోషంగా ఉండాలని వారు ఆశీర్వదించారు. ఆయనతో పాటు మాజీ జడ్పిటిసి విద్యాసాగర్, మండలం ముదిరాజ్ కమిటీ అధ్యక్షులు వార్ల వెంకటయ్య. గోపాల్, వెంకటన్న. సర్పంచ్ వంశీ..ముదిరాజ్ సంఘం సెక్రెటరీ నారాయణ. బాలకృష్ణ. రామచంద్రయ్య .శ్రీను. బంటు శ్రీను. అంజనేయులు, బాలకృష్ణయ్య. మాజీ సర్పంచ్ సయాబ్, ధర్మారెడ్డి సంఘం సభ్యులు రామ్ కొండ. కృష్ణ. రఘువెందర్. ప్రవీణ్. మైబన్న, శేఖర్. ర్యాకం కేశవులు గండీడ్. కుటుంబం సభ్యులు తదితరులు. పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 13 :**
ఆర్మూర్ పట్టణం నిజామాబాద్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ సందర్భంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆర్మూర్ టౌన్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని సి కన్వెన్షన్ హాల్ లో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మసీద్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు తెలియజేస్తూ కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ పండుగ సందర్భంగా తీసుకోవలసిన భద్రత చర్యలు ప్రజల సహకారం శాంతి భద్రతల పరిరక్షణ పై ప్రత్యేక చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ నరేందర్, వెటర్నటి డాక్టర్ ప్రభాకర్, రూరల్ సీఐ జాన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్టు

## భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే13 :**
ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు.బుధవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రత్యేక విద్యా వారోత్సవాల రోజు వారి కార్యాచరణ కార్యక్రమాలపై మండల విద్యాశాఖ అధికారులు, సర్పంచ్ లతో వర్క్ షాప్ నిర్వహించారు.ముందుగా సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే దేవాలయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ మీద పటిష్టమైన ఆలోచనతో ముందుకు వెళుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగాలన్న లక్ష్యంతో ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య అందించేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో ఒక ప్రాథమికోన్నత పాఠశాలను ఎంపిక చేసి సెమి రెసిడెన్షియల్ పాఠశాలలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలలల్లో ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి వసతి గృహాల్లోని విద్యార్థులకు 200 శాతం కాస్మెటిక్ చార్జీలు, 40 శాతం డైట్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. సర్పంచులు తమ తమ పరిధిలో గల పాఠశాలలను తనిఖీ చేసి విద్యాబోధన, మెనూ అమలును పరిశీలించాలని ఆయన సూచించారు. భవిష్యత్ తరాలను మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత మనందరిపైందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ కంటే ప్రభుత్వ వ్యవస్థ చాలా పటిష్టమైనదని, అనుభవజ్ఞులైనటువంటి ఉపాధ్యాయులు ఉన్నారని ఆయన తెలిపారు. పాఠశాలల్లో క్రీడా స్థలాలు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని తెలిపారు. ప్రభుత్వపాఠశాలలలో లైబ్రరీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు పాఠనాశక్తిని పెంపొంది ంచడమే కాకుండా ఉద్యోగాలు సాధనకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. విద్యా వ్యవస్థను బలిపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ క్రమంలో ఎక్కడైనా తప్పులు జరిగితే ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. పాఠశాలల మీద నుండి విద్యుత్ లైన్లు వెళ్తుంటే అట్టి జాబితాను అందజేయాలని వాటిని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ" విద్యార్థుల కొరకు ప్రభుత్వం చేస్తున్న ఖర్చు భవిష్యత్తుకు పెట్టుబడి అన్నారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి రోజు చేయాల్సిన కార్యక్రమాలను నిర్దేశించినట్లు తెలిపారు. విద్య మీద సర్పంచులు ఫోకస్ పెట్టి విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపా యాలు కల్పన పనులు చేపట్టి పాఠశాలలను సుందరీకరణ చేసినట్లు తెలిపారు. జిల్లాలో యంగ్ ఇండియా మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. ఈ సంవత్సరం 10వ తరగతి, ఇంటర్‌లో మంచి ఫలితాలు సాధించామని,విద్యార్థులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందిం చారు. విద్యార్థులు బాగా చదివి మన జిల్లాకు, రాష్ట్రానికి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. విద్యా వైద్యంపై ప్రభుత్వం ఎక్కువ ఫోకస్ పెడుతున్నట్లు ఆయన సూచించారు.ప్రతి పాఠశాలను ఆదర్శపాఠశాలగా తీర్చిదిద్దడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసిపనిచేయాలని పిలుపునిచ్చారు. బడిబాట కార్యక్రమంలో విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్ఓ వసంతకుమారి, జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ అన్ని మండలాల ఎంఈఓలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పేదల సొంతింటి కల సాకారం

## -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్.మే13(మీడియా టుడే):-**
ప్రజా పాలనలో భాగంగా పేదల సొంతింటి కల సాకారం అవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి కుటుంబం గౌరవప్రదంగా నివసించేలా సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని ఆయన అన్నారు. హన్వాడ మండలం, కొత్తపేట మరియు చిన్నదర్పల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన గృహ ప్రవేశం చేస్తున్న లబ్ధిదారులు చింతగింజ శిరీష--రాజు యాదవ్ కుటుంబం మరియు మంగూరి చెన్నమ్మ--హన్మంతు కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి ఇళ్లను అందజేసి, కొత్త గృహాల్లో సుఖశాంతులతో జీవించాలని ఆశీర్వదించారు. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు స్థిరమైన నివాసం కల్పించడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు అభివృద్ధి చెందడంతో పాటు ప్రజల జీవనోపాధి కూడా మెరుగుపడుతుందని తెలిపారు. అలాగే, పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి , హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. మహేందర్ , యాదిరెడ్డి, బొట్టు వెంకట్ నాయక్, లక్ష్మణ్ నాయక్, మెండె నాగరాజు, విజయ్ నాయక్, యాదన్న యాదవ్, తిరుపతయ్య, లింగం నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రేమ పేరుతో మోసం యువతిపై లైంగిక దాడి నిందితుడి అరెస్ట్

## నిందితుడిని చాకచక్యంతో అదుపులోకి తీసుకున్న పోలీసులు




**వరంగల్ జిల్లా బ్యూరో మే 13,మీడియా టుడే.**
గీసుగొండ మండలంలో ప్రేమ పేరుతో యువతిని మోసం చేసి లైంగిక దాడికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధిత యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన గీసుగొండ పోలీసులు ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గీసుగొండ మండలం మనుగొండ గ్రామానికి చెందిన తుప్పరి ఉదయ్ శంకర్ అనే వ్యక్తి పదవ తరగతి నుంచే యువతితో పరిచయం పెంచుకొని ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మబలికినట్లు సమాచారం. ఈ క్రమంలో వివాహం పేరుతో పలుమార్లు బెదిరింపులకు గురి చేస్తూ బలవంతంగా శారీరకంగా కలిసినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది.అలాగే వివాహం గురించి ప్రశ్నించగా యువతి ఫోటోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని, కుటుంబ సభ్యులను చంపేస్తానని బెదిరించినట్లు ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 24 రాత్రి సమయంలో నిందితుడు యువతి ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించగా స్థానికులు పట్టుకొని ప్రశ్నించినట్లు తెలిసింది. ఆ సమయంలో తాను ఆమెను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని గ్రామస్తుల ఎదుట చెప్పినట్లు సమాచారం.తరువాతి రోజు ఏప్రిల్ 25న యువతి కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలతో కలిసి నిందితుడి ఇంటికి వెళ్లి వివాహం విషయమై మాట్లాడగా, నిందితుడు ఉదయ్ శంకర్‌తో పాటు అతని తండ్రి సమ్మయ్య, అక్క అన్నపూర్ణ కలిసి యువతిని దూషించి బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, పరారీలో ఉన్న నిందితుడు తుప్పరి ఉదయ్ శంకర్‌ను ఈరోజు సాయంత్రం ఊకల్లు క్రాస్ వద్ద అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.ఈ కేసులో బాధితురాలి వివరాలను చట్టరీత్యా గోప్యంగా ఉంచినట్లు గీసుగొండ సీఐ తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్. మే13(మీడియా టుడే):-**
మహబూబ్‌నగర్ జిల్లా , హన్వాడ మండలం లోని వెంకటమ్మ కుంట తాండా కు చెందిన పాత్లావత్ శాంతిబాయి. పాత్లావత్ చందర్ నాయక్ ల కుమార్తె వివాహం వారి స్వగృహంలో జరిగింది. ఇట్టి వివాహ వేడుకలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులు చిరంజీవి సంధ్య, చిరంజీవి రాజులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, వెంకటమ్మ కుంట తాండా సర్పంచ్ బొట్టు వెంకట్ నాయక్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్ , డిసిసి ఉపాధ్యక్షులు వేముల కృష్ణయ్య, నాయకులు యాదిరెడ్డి, లింగం నాయక్ , గోవింద్ యాదవ్, విజయ్ నాయక్, తుప్పలి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రైతు శాస్త్రవేత్త కావాలి

**డాక్టర్ నీలిమ, డాక్టర్ కృష్ణ తేజ.**

**'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అవగాహన కార్యక్రమం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే13(మీడియా టుడే):**
అశ్వరావుపేట మండలంలోని అనంతారం గ్రామంలో మంగళవారం "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి రైతు శాస్త్రీయ పద్ధతులను అవలంబిస్తూ వ్యవసాయంలో ముందుకు సాగాలని డాక్టర్ నీలిమ, డాక్టర్ కృష్ణ తేజ సూచించారు.కార్యక్రమంలో రైతులకు యూరియాను పరిమితంగా వినియోగించడం, రసాయనాల వినియోగాన్ని తగ్గించడం, పంటల వైవిధ్యీకరణ, భూగర్భ జలాల సంరక్షణ, సేంద్రియ వ్యవసాయం వంటి ఆరు ముఖ్య అంశాలపై శాస్త్రవేత్తలు విపులంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు, మహిళలు, యువకులు హాజరై శాస్త్రవేత్తలను ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, సహజ సాగు విధానాలపై శాస్త్రవేత్తలు రైతులకు సూచనలు అందించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనూష దేవి, గ్రామ కార్యదర్శి విజయలక్ష్మి, అశ్వరావుపేట వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. దాదాపు వందమంది రైతులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.వానాకాలం ప్రారంభానికి ముందు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం రైతులకు ఎంతో ఉపయోగకరమని పాల్గొన్న రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## సాంస్కృతిక వైభవం ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు



**ములుగు జిల్లా మే13(మీడియా టుడే)**
ములుగు సంస్కృతిక వైభవం ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు పరిశీలించారు.బుధవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం ములుగు సంస్కృతిక వైభవం ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు పరిశీలించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని,వేదిక ప్రాంగణం, పరిసర ప్రాంతాలు నిరంతరం శుభ్రంగా ఉంచేలా చూడాలని, ఉత్సవాలకు విచ్చేసే కళాకారులకు ,విద్యార్థులకు, క్రీడాకారులకు,ప్రజలకు అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, డీఈవో సిద్ధార్థ రెడ్డి, డిపిఓ వెంకయ్య, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, తాసిల్దార్ విజయభాస్కర్ సంబంధిత అధికారులు, తదితరులు

## తిరుమలగిరిలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



**భూపాలపల్లి /రేగొండ మీడియా టుడే మే13**
జిల్లాలోని రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో బుధవారం ముదిరాజుల కులదైవం పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆలయం కొరకు ఆర్థిక సాయం చేసిన మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి. ఆయనతోపాటు బిఆర్ఎస్ మండల నాయకులు గ్రామ నాయకులు ముదిరాజ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలూ రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది

**-మంత్రి పొన్నం ప్రభాకర్ -మండలం లో వరి ధాన్యం కొనుగోలు సెంటర్ సందర్శన**

**-ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి హాజరు**



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 13 :**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని ఎల్లప్పుడూ ఏళ్ల వేళలా అహర్నిశలు రైతు మేలు కోసమే తొడ్పడుతుంది అని మంత్రి పొన్నం అన్నారు. ఆయన బుధవారం చిగురుమామిడి మండలం లోని నవాబ్ పేట గ్రామం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అక్కడున్న రైతులతో హమాలీలతో సరదాగా ముచ్చటించారు . రైతులు ఎలాంటి విషయం లో ఇబ్బందులు పడొద్దు అని వారికి అన్ని సేవలు, సౌకర్యాలు, గ్రామ సర్పంచ్ అధికారులు చూస్కోవాలని అన్నారు . రైతులను ఎక్కువ ఇబ్బందులు పెట్టొద్దు అని గన్ని బ్యాగ్స్ అందుబాటులో ఉంచాలని , టార్పలిన్లు కూడా అందుబాటులో ఉంచాలని,కాంటా పూర్తి ఐన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు పంపాలని ఎలాంటి ఆలస్యం చేయరాదని , అందుకుగాను రవాణా కోసం ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఏం. వీ. ఏ అధికారిని కూడా నియమించినట్టు ఆయన తెలిపారు. మంత్రి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులు మరియు హమాలీ లతో మాట్లాడుతూ కరచాలనం చేశారు. వారికి ఆయన ఇచ్చిన మర్యాద పట్ల రైతులు,ప్రజలు, హమాలీలు, సంతోషాన్ని వ్యక్త పరచారు. కొనుగోలు కేంద్రం లో ఏలాంటి సమస్యలు తలెత్తొద్దు అని రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకూడదు అని అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన అధికారులకు సూచించడం జరిగింది, ఇది ఇలా ఉండగా నవాబ్ పేట గ్రామంలో ఇందిరమ్మ ఇళు లబ్ధి దారుడు అయిన బోదాసు రవి లలిత ల నూతన గృహ ప్రవేశానికి సైతం ఆయన హాజరు అయినారు . రాష్ట్రం లో ఉన్న ప్రతి పేద వాడి సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ లక్ష్యం అని ఇందిరమ్మ కలలు గన్న రాజ్యాన్ని నిర్మించడం లో బాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను దఫాల వారీగా మంజూరు చేస్తాం అని, గ్రామం లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను త్వరిత గతిన నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా గ్రామ పాలక వర్గం చూడాలని ఆయన సూచించారు , ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శ్రీమతి గుళ్ళ రజిత రాజు , గ్రామశాఖ అధ్యక్షుడు ఉపసర్పంచ్ ఇనుగాలా శ్రీనివాస్ రెడ్డి , కార్యదర్శి సంపత్, డీ .సీ.సీ ఉపాధ్యక్షుడు మాజీ జెడ్. పీ టీ.సీ గీకురు రవీందర్ హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వార్డు మెంబర్ బోయిని వేణు, నాయకులు గుళ్ళ రాజు , బోయినీ వంశి క్రిష్ణ, కాశపాక శంకర్,మ్యకల రాజేందర్, వార్డు సభ్యులు బోయిని విజేత,రాణా,రఘు,సుజాత, మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సహాయ ఉపకరణాలు అందించడంలో అలింకో సంస్థ సహకారం అభినందనీయం

**జిల్లా కలెక్టర్ కె. హరిత**



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే13( మీడియా టుడే )**
జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహాయ ఉపకరణాలు అందించడంలో అలింకో సంస్థ ముందుకు రావడం అభినందనీయమని ఈ జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రకటి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, జిల్లా విద్యాశాఖ అధికారి లలిత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సహాయ ఉపకరణాలు అందించడానికి అలింకో సంస్థ సహకారం అభినందనీయమని అన్నారు. గత 2 నెలల క్రింద జనకాపూర్ లో భవిత కేంద్రంలో సందర్శించినప్పుడు పిల్లల తల్లిదండ్రులు ఉపకరణాల అవసరాన్ని తన దృష్టికి తీసుకురావడంతో ఈ విషయమై అలింకో సంస్థ వారిని సంప్రదించడం జరిగిందని, దాదాపు 22 లక్షల రూపాయలతో 184 మంది ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపకరణాలు అందించేందుకు సంస్థ వారు ముందుకు వచ్చారని తెలిపారు. మనం దివ్యాంగ పిల్లలపై జాలి మాత్రమే చూపించకుండా వారికి సమాజంలో మనతో సమానంగా జీవించేందుకు మనోధైర్యాన్ని కల్పించాలని తెలిపారు. దివ్యాంగులు ఎన్నో రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. పిల్లలకు పంపిణీ చేసిన సహాయ ఉపకరణాలను ఉపయోగించుకోవాలని, ఏవైనా సమస్యలు వస్తే అలింకో సంస్థను సంప్రదించాలని తెలిపారు. శారీరక, మానసిక దివ్యాంగత్వం, వినికిడి లోపం, అంధత్వంతో బాధపడుతున్న పిల్లలకు అవసరమైన ఉపకరణాలు వీల్ చైర్లు, చంక కర్రలు, ట్రై సైకిల్లు, కోలెటర్లు, వినికిడి పరికరాలు, బ్రెయిలీ ప్లేట్లు, ఎమ్మార్ కిట్లు, కృత్రిమ అవయవాల వంటి ఉపకరణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్ మీడియా టుడే మే 13:-**
బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, పశువుల అక్రమ రవాణా నివారణ మరియు సామాజిక సామరస్య పరిరక్షణపై తెలంగాణ రాష్ట్ర గౌరవ డీజీపీ శ్రీ సి.వి. ఆనంద్ గారు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగను జిల్లావ్యాప్తంగా ప్రజలు ప్రశాంత వాతావరణంలో, పరస్పర గౌరవం మరియు మత సామరస్యంతో జరుపుకోవాలని కోరారు. పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు.జిల్లాలోని సరిహద్దు ప్రాంతాలు, జాతీయ రహదారులు, ప్రధాన కూడళ్లు మరియు సున్నిత ప్రాంతాలలో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24 గంటల పాటు కట్టుదిట్టమైన నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అక్రమ పశువుల రవాణాను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను నియమించి అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని పేర్కొన్నారు. పశువులను తరలించే వారు పశువైద్యాధికారులు జారీ చేసిన ఆరోగ్య ధృవీకరణ పత్రాలు, రవాణా అనుమతులు మరియు సంబంధిత చట్టపరమైన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. పశువుల రవాణాలో నిబంధనలు పాటించని వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా అక్రమ రవాణాను అడ్డుకునే పేరుతో ఎవరైనా వ్యక్తులు లేదా సంఘాలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అల్లర్లు, దాడులు లేదా మత విద్వేషాలకు దారితీసే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చట్టాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా పోలీసు శాఖదేనని ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. సామాజిక మాధ్యమాల ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారాలు, వదంతులు లేదా ప్రజల్లో భయాందోళనలు సృష్టించే సందేశాలు పంపించిన వారిని సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ తదితర వేదికల నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసు అధికారులు ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, గ్రామ పెద్దలు మరియు శాంతి కమిటీ సభ్యులతో సమన్వయం కొనసాగిస్తున్నారని తెలిపారు. కమ్యూనల్ అంశాలకు సంబంధించిన పాత నేరస్తులు, రౌడీ షీటర్లు మరియు అనుమానితులపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు ఆదేశించారు.అక్రమ రవాణా, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు, డయల్-100కు లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712670056 కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వికారాబాద్ ఆర్‌డిఓ వాసుచంద్ర, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి సదానందం, డీసీఆర్‌బీ డీఎస్పీ జానయ్య, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, తాండూర్ డీఎస్పీ యాదయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు, ఎస్‌ఐలు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యమును కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలి

**జిల్లా కలెక్టర్ కె. హరిత**



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే13 ( మీడియా టుడే )**
రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం, మొక్కజొన్న పంట ఉత్పత్తులను నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తుందని తెలిపారు. జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కొరకు 40 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించి అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, మాయిశ్చర్, పాడీ క్లీనర్ లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఐకెపి, పి ఏ సి ల ద్వారా కొనుగోలు కేంద్రాలలో దాన్యం కొనుగోలు జరుగుతుందని, ఆసిఫాబాద్ డివిజన్ లో ఐకెపి ద్వారా 6 కేంద్రాలు, కాగజ్ నగర్ డివిజన్ లో 15 ఐకెపి కేంద్రాలు, 19 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 149 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ప్రతి కేంద్రానికి మండల వ్యవసాయ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. అకాల వర్షాలతో ధాన్యం దెబ్బతినకుండా కొనుగోలు చేసిన వెంటనే కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ క్రమంలో లారీలు, హమాలీల కొరత లేకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలోని రెబ్బెన మండలం కొమురవెల్లి గ్రామంలో సందీప్ అనే కౌలు రైతు ఇంటి వద్దకే వచ్చి కొనుగోలు చేయాలని అధికారులను కోరగా కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు కొరకు అన్ని రకాల సౌకర్యాలు, వసతులు కల్పించడం జరిగిందని, రైతులు తమ ధాన్యాన్ని కేంద్రాల వద్దకు చేరుకొని విక్రయించాలని సూచించారు. రైతులు ఎలాంటి సందేహం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో 3 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలోని కాగజ్ నగర్, కౌటాల, జైనూర్ లలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. మొక్కజొన్న పంట ఉత్పత్తిని గోనె సంచులలో తీసుకువచ్చినట్లయితే సంబంధిత చెల్లింపులు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని తెలిపారు.

# ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మాస పూజ



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 13 :**
ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలోని అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి ఆర్మూర్ ఆధ్వర్యంలో ప్రతినెల 2వ బుధవారం నిర్వహించే మాస పూజ కార్యక్రమాన్ని బుధవారం అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు పుట్టి మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. అయ్యప్ప ఆలయంలో నగేష్ శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో పూజ, మెట్ల పూజ నిర్వహించిన అనంతరం అన్న వితరణ కార్యక్రమాన్ని గురుస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు అన్న వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. గురుస్వామి నగేష్ శర్మ మాట్లాడుతూ ప్రతినెల రెండవ బుధవారం మాస పూజ కార్యక్రమాన్ని నిర్వహించి అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు ప్రతినెల రెండవ బుధవారం మాస పూజలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ అయ్యప్ప సేవ సమితి ప్రధాన కార్యదర్శి మీసాల రవి, కోశాధికారి గాజరెడ్డి నర్సారెడ్డి, గౌరవ అధ్యక్షులు పెంట జలంధర్, సలహాదారులు జనార్దన్ గౌడ్, రెడ్డి ప్రకాష్, గంట విప్లవ్, మామిడిపల్లి దత్తు ప్రభు, పూల నరసయ్య, సహాయ కోశాధికారి షేర్ ఒడ్డెన్న, ఉపాధ్యక్షులు నందు, పూల ప్రసాద్, అశోక్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జన్నెపల్లి రంజిత్, స్వాములు ధన్పాల్ శివ, కౌన్సిలర్ నర్మే నవీన్, మీసాల రాజేశ్వర్, మహేష్, కౌటికే విజయ్, ధ్యాగ ఉదయ్, గంగాధర్ గౌడ్, సర్జికల్ రాజేష్, నవీన్, రాజశేఖర్, జంబి హనుమాన్ ఆలయ కమిటీ డైరెక్టర్ నారాయణ, భోజన్న, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి

## లెనిన్ వత్సల్ టోప్పో



**ములుగు జిల్లా(ఏటూరునాగారం ఐ టీ డి ఏ )మీడియా టుడే)**
ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాలలో ఉచిత శిక్షణ, వసతి మరియు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఏటూరునాగారం ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఐ టీ డి ఏ ఏటూరునాగారం ఆధ్వర్యంలో యూత్ ట్రైనింగ్ సెంటర్స్ ఆధ్వర్యంలో నేషనల్ స్కిల్ సెక్టార్ ట్రైనింగ్ ఏజెన్సీల ద్వారా సుమారు 75 రోజుల నుండి 178 రోజుల వరకు వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని,శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లతో పాటు ఉపాధి అవకాశాలు కూడా కల్పించబడతాయని పేర్కొన్నారు. ఏటూరునాగారం కేంద్రం లో సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలర్, ఎంబ్రాయిడరీ మెషిన్ ఆపరేటర్, బ్యూటీ థెరపిస్ట్, హెయిర్ డ్రెస్సర్.వరంగల్ కేంద్రంలో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, వేర్ హౌస్ సూపర్ విజన్, ఆప్టికల్ ఫైబర్ టెక్నీషియన్, ఇరిగేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ.కాటారం కేంద్రంలో ఫుడ్ & బెవరేజ్ సర్వీస్, సోలార్ పంప్ టెక్నీషియన్, టూ వీలర్ సర్వీస్ టెక్నీషియన్, ఫీల్డ్ టెక్నీషియన్ (ఏసీ), డిజిటల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ అంశాలలో ఉచిత వసతి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన గిరిజన యువతీ యువకులు తమ విద్యార్హత జిరాక్స్ పత్రాలతో ఏటూరునాగా ంలోని ఐ.టి.డి.ఏ కార్యాలయంలో 19 మే 2026 తేది వరకు నేరుగా దరఖాస్తు చేసుకోవాలని ,మరింత సమాచారం సెల్ ఫోన్ నెంబర్లను 9490341911,8008932159, 7981633716 సంప్రదించాలని అన్నారు అర్హులైన గిరిజన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రాజెక్టు అధికారి ప్రకటలో తెలియజేశారు

# ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ మాసాంతం వరకు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే13 ( మీడియా టుడే )**
ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ ఈ నెల చివరి వరకు 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, మండలాల తహసిల్దార్లు, సూపర్వైజర్లతో ఆసిఫాబాద్ నియోజకవర్గస్థాయి ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ మాసాంతం వరకు 100 శాతం పూర్తి చేయాలని, నియోజకవర్గంలోని మండలాల తహసిల్దార్లు, ఎ పి ఎం లు, సూపర్వైజర్లు మ్యాపింగ్ శాతం తక్కువ ఉన్న ప్రాంతాలలోని పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, బూత్ స్థాయి అధికారులు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు తెలుసుకోవాలని తెలిపారు. మరణించిన ఓటర్లు, గ్రామంను వదిలి వెళ్ళిపోయిన ఓటర్లను గుర్తించి నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం తొలగించాలని తెలిపారు. సెర్ప్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళల సహకారం తీసుకోవాలని, రాజకీయ పార్టీలు తమ పార్టీ తరఫున బూత్ స్థాయి ఏజెంట్ల జాబితాను అందించాలని, మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలని తెలిపారు. అనంతరం తహసిల్దార్లతో ధాన్యం కొనుగోలు, గోనె సంచుల లభ్యత, మొక్కజొన్న కొనుగోలు, భూభారతి దరఖాస్తుల పరిశీలన, ధ్రువపత్రాల జారీ, పెండింగ్ అంశాలపై సమీక్షించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను సందర్శించి ప్రక్రియ వేగవంతం చేయడానికి ప్రతిరోజు పర్యవేక్షించాలని తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, సూపర్వైజర్లు, గిర్దావార్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గురువారం కన్నాయిగూడెం మండలంలో ప్రజా దర్బార్ కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా (కన్నాయిగూడెం మండలం )మే13 (మీడియా టుడే)**
రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను స్థానికంగానే తెలుసుకొని పరిష్కరించే విధంగా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.
కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ మైదానం లో ఉదయం 8:00 గంటలకు,ముప్పనపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఉదయం 10:00 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో కన్నాయిగూడెం మండలంలోని లక్ష్మీపురం,ముప్పనపల్లి గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, రెండు గ్రామాల పరిధిలోని ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారుప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన ప్రత్యేక పూజలు

## తెలంగాణ గౌడ సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్



**భూపాలపల్లి మీడియా టుడే మే 13**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లినియోజకవర్గం లోని నాగారం గ్రామంలో గౌడ సంఘం రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఈ కార్య క్రమానికి హాజరైన తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్,మాజీ జడ్పీటీసి కంకటి రాజవీరు గౌడ్, బార్ కౌన్సిలర్ అధ్యక్షులు కుసురు సురేష్ కుమార్ గౌడ్, బాలగోని రమేష్ గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, బుర్ర రాజయ్య గౌడ్,గడ్డం సదానందం గౌడ్,గ్రామంలోని గౌడ సంఘం నాయకులు గౌడ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సన్మానం



**మేడిపల్లి-మీడియా టుడే-మే 13:**
మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత సంవత్సరం సాధించిన ఫలితాలకు సంబంధించిన ఫ్లెక్సీ బుధవారం ఆవిష్కరణ చేసి... కళాశాల కమిటీ చైర్మన్ మార్గం నర్సారెడ్డి, జనరల్ సెక్రటరీ చెపూరి నాగరాజు, సభ్యులు దాసరి శంకర్ లను శాలువతో సన్మానం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల కొరకు చేపడుతున్న ఉచిత విద్య ఉచిత పుస్తకాలలో పాటు ఈ సంవత్సరం నుండి మధ్యాహ్నం భోజనం కూడా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు, ఉపన్యాసకులు అనీష్, రాజు, సాయి కృష్ణ, విశ్వ ప్రసాద్, రాంబాబు, లక్ష్మణ్, జ్ఞానేశ్వర్ నాగేశ్వరి, రాజశేఖర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల ఎంపిక ప్రక్రియ చేపట్టిన అధికారులు



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, మే 13**
చిన్నంబావి మండలం ఎంపీడీవో కార్యాలయంలోఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి, సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటర్వ్యూలు, ధ్రువపత్రాల పరిశీలన చిన్నంబావి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. వివిధ బ్యాంకుల అధికారులు, కార్పొరేషన్ సిబ్బంది అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించి అర్హతలను నిర్ధారించారు.స్వయం ఉపాధి పథకాల కింద ఆటోలు, గొర్రెలు--మేకల పెంపకం, బర్రెల పెంపకం యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకున్న 66 మంది లబ్ధిదారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అభ్యర్థుల ఆదాయ, కుల, నివాస ధ్రువపత్రాలతో పాటు ఇతర పత్రాలను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రాథమికంగా ఎంపికైన 11 యూనిట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నట్లు తెలిపారు.ఎస్సీ కార్పొరేషన్ జూనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య, ఎంపీఓ రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నంబావి ఎస్బీఐ మేనేజర్ అలీ భాష, జటప్రోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ కృష్ణప్రసాద్, పెంట్లవెల్లి బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ వీపనగండ్ల మేనేజర్లు పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని లబ్ధిదారులకు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు మండల అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే13 (మీడియా టుడే)**
జనగణన 2027 లో భాగంగా చేపట్టిన ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎన్యూమరేటర్లకు వివరాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ప్రతి ఇంటిని సందర్శించాలని, ఆయా కుటుంబ సభ్యుల నుండి పొందుపరిచిన 32 ప్రశ్నలకు వివరాలు సేకరించి స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలోని ఇండ్ల యజమానులు ఎన్యూమరేటర్లకు సహకరించి పారదర్శకంగా వివరాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్‌పోస్టుల వద్ద ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**పండుగ నేపథ్యంలో పోలీసుల అప్రమత్తత పెంపు**

**అంతారం, ధరూర్ చెక్‌పోస్టుల వద్ద జిల్లా ఎస్పీ విస్తృత తనిఖీలు**





**వికారాబాద్ మీడియా టుడే మే 13:-**
బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలను కాపాడడం మరియు అక్రమ రవాణా నివారణకు పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఐపీఎస్ తాండూర్ పరిధిలోని అంతారం గ్రామం చెక్‌పోస్ట్ మరియు ధరూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టులను ఆకస్మికంగా సందర్శించి అక్కడ అమలు చేస్తున్న భద్రతా చర్యలను సమీక్షించారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ గారు పండుగల సమయంలో వాహనాల తనిఖీ అత్యంత కీలకమని తెలిపారు. అనుమానాస్పద వాహనాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలోకి వచ్చే వాహనాలపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు.పశువుల అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశాలు ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్, ధరూర్ ఇన్స్పెక్టర్ రఘు రాములు, ఎస్ఐ రాఘవేందర్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

# రక్తదానం చేసిన 108 సిబ్బంది

**రాయికల్-మీడియా టుడే-మే 13:**



రాయికల్ మండలం చింతలూరు గ్రామానికి చెందిన గర్భవతి భూక్యా గంగు ప్రసవం కోసం ఆసుపత్రిలో చేరింది. అమెను పరీక్షించిన వైద్యులు రెండు యూనిట్ల ఏ పాజిటివ్ రక్తం అవసరమని కుటుంబ సభ్యులకు తెలుపగా... 108 సిబ్బంది ఈఏంటీ చెలిమెల మల్లేశం, పైలట్ తిప్పని శేఖర్ లు రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన చెలిమెల మల్లేశం, పైలట్ తిప్పని శేఖర్ లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


# జిల్లాలోని రైతుల సమస్యలను చరవాణి ద్వారా మాట్లాడి పరిష్కరించిన జిల్లా కలెక్టర్ హరిత

**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే13 ( మీడియా టుడే )**



రైతులు వరి ధాన్యం ఆరబెట్టి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే తప్పనిసరిగా కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. జిల్లాలోని రెబ్బెన మండలం కొమురవెల్లి గ్రామానికి చెందిన కౌలుదారు సందీప్ తన పొలం వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ చేసిన అభ్యర్థనపై జిల్లా కలెక్టర్ స్పందించి బుధవారం టెలిఫోన్ ద్వారా సదరు సందీప్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ధాన్యాన్ని తేమశాతం, మట్టి గడ్డలు వంటి నిబంధనలు పాటించి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చినట్లయితే ధాన్యం కొనుగోలు చేస్తామని అవగాహన కల్పించడంతో సదరు సందీప్ అంగీకరించి కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తానని తెలిపారు. రైతుల సౌకర్యార్థం జిల్లాలో 40 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు అందించి ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



**త్రిపురారం మండలం, నల్గొండ జిల్లా: మీడియా టు డే**

-త్రిపురారం మండలం,బోర్రాయిపాలెం గ్రామంలోవెలసిన శ్రీభూదేవి, శ్రీదేవి, సమేత వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి మరియు వారి కుమారుడు నూతన దంపతులు,అజిత్ రెడ్డి,లక్ష్మీ సౌజన్య (ఐ.పి.ఎస్)బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయానికి చేసిన నూతన దంపతులను పట్టు వస్త్రాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలోనిడమనూర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి,పెద్ద బోయిన శ్రీనివాస్ యాదవ్,స్థానిక సర్పంచ్ పుల్లయ్య యాదవ్, దేవాలయ కమిటీ చైర్మన్ బిట్టు వసంత రవికుమార్,లోక్యా తండా సర్పంచ్ కాంతారావు నాయక్,ఉప సర్పంచ్ శేఖర్, మొండి కత్తి అశోక్, రాజేంద్రనగర్ ఉప సర్పంచ్ శ్రీను, కృష్ణ,హనుమా నాయక్, బాలు,షేక్ మౌలానా,మరియు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే13:**

జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.బుధవారం కాటారం మండలం కొత్తపల్లి, కాటారం వ్యవసాయ మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాప్యం లేకుండా దాన్యం కొనుగోలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల వద్ద తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు.రవాణా సమస్య ఉంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. రోజుకు రెండు లారీలు కొనుగోలు కేంద్రాలకు పంపాలని ఆదేశించారు.కచ్చితమైన రిజిస్టర్లు ఏర్పాటు చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు.అక్కడి నుండి మలహార్ మండలం కొండంపేట, కొయ్యూరు లోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని శుభ్రపరచాలని తాలు, రాళ్లు ,మట్టి గుల్లలు లేని నాణ్యమైన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు రైతుల సహకరించాలన్నారు. ప్యాడి క్లీనింగ్ పరికరాలు అందుబాటులో లేకపోతే మరొక చోట నుంచి తెప్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంత కుమారి, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## జిల్లా ఎస్పీలకు డిజిపి సివి.ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఖమ్మం జిల్లా సిపి సునీల్ దత్



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా వివిధ శాఖల అధికారుల సమన్వయం, పటిష్టమైన ముందస్తు ప్రణాళిక, క్షేత్రస్థాయి పర్యవేక్షణతో విజయవంతం చేయాలని రాష్ట్ర డీజీపీ సీవీ.ఆనంద్ అధికారులు సూచించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని పోలీస్, పశుసంవర్ధక, రెవెన్యూ, మున్సిపల్ శాఖల ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ లో డీజీపీ మాట్లాడి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో చెప్పటిన చర్యలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వివరిస్తూ.. గోవధను నిరోధించడానికి, అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లాలో ఏడు చెక్ పోస్టు ఏర్పాటు చేసి పోలీసు,పశు సంవర్ధక శాఖ సిబ్బందితో కూడిన ఉమ్మడి బృందాలతో 24/7 తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పశువైద్యుల ధ్రువీకరణ పత్రాలు లేకుండా జంతువులను రవాణా చేస్తే జప్తు చేస్తున్నామని, అదేవిదంగా సరైన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండి నిబంధనలకు అనుగుణంగా రవాణా చేసే వాహనాలకు ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు.అనుమానాస్పద చర్యలు, పశువుల అక్రమ రవాణాపై సమాచారం అందించడానికి పోలీసు కామాండ్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659111 కు కాల్ చేయవచ్చని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఇప్పటికే గో రక్షక కమిటీలతో,ముస్లిం మత పెద్దలు, ఖురేసి కమిటీ సభ్యులతో వేరువేరుగా సమావేశం ఏర్పాటు చేసి చట్టాన్ని చేతిలో తీసుకొని శాంతి భద్రతల సమస్య సృష్టించొద్దని అవగాహన కల్పించమన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మత సామరస్యానికి చిహ్నంగా బక్రీద్ పండుగ నిర్వహించుకునేలా పటిష్ట ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. గోవులను రక్షించడంలో భాగంగా పోలీస్ శాఖ వాహనాలను సీజ్ చేసినప్పుడు గోవులను గోశాలకు తరలించినప్పుడు వాటికి.. దానా అందించడానికి మున్సిపల్ శాఖ తరపున చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జంతు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, మున్సిపల్ అధికారుల సహకారంతో తొలగించే చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు. వీడియో కాన్ఫిరెన్స్ లో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం, ఏసీపీలు రమణమూర్తి,సారంగపాణి,సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు భాగస్వామ్యులు కావాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే13 (మీడియా టుడే)**

ప్రభుత్వం విద్యారంగ బలోపేతానికి అనేక చర్యలు చేపడుతుందని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు విద్యాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, జిల్లా విద్యాశాఖ అధికారి లలిత, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకాష్, వైస్ చైర్ పర్సన్ ఎండి. అహ్మద్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు అలీబిన్ అహ్మద్ లతో కలిసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాలపై ఆసిఫాబాద్ నియోజకవర్గ సర్పంచులు, కౌన్సిలర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల సంఖ్య పెంపొందించడం అంశాలపై స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదరించడం వలన విద్యార్థుల ప్రవేశాలు పెరిగి చదువు మధ్యలో మానేవేసే పిల్లల సంఖ్య క్రమంగా తగ్గుతుందని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో విద్యార్థుల తల్లిదండ్రులలో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ప్రతినెల పాఠశాలలను సందర్శించడం, బడి వయసు పిల్లలు ప్రభుత్వం పాఠశాలలో చేరేలా చూడడం, ప్రతి నెల నిర్వహించే పేరెంట్స్ కమిటీ సమావేశాలలో పాల్గొనడం, పాఠశాలల పరిశుభ్రతను పర్యవేక్షించడం, పాఠశాలలలో నెలకొన్న చిన్న సమస్యలను పరిష్కరించడం, బాలిక విద్యను ప్రోత్సహించడం, దివ్యాంగ పిల్లలకు మద్దతునిచ్చి వారికి భరోసా కల్పించడం, క్రీడలకు తమ ప్రోత్సాహాన్ని అందించడం, పాఠశాల విద్యార్థుల ప్రతిభను, విజయాలను ప్రచారం చేయడం, పాఠశాలలను గౌరవంగా చూసుకునేలా సర్పంచులు, కౌన్సిలర్లు, పంచాయతీ పాలకవర్గం భాగస్వాములు కావాలని తెలిపారు. ఉపాధ్యాయుల సమయపాలన, నాణ్యమైన విద్య బోధనపై పర్యవేక్షించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, సర్పంచులు, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ అర్బన్ 2.0 లో భాగంగా తడి చెత్త, పొడి చెత్తను సేకరించాలి

## జిల్లా కలెక్టర్ కె. హరిత



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే13 (మీడియా టుడే)**

స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్ 2.0 లో భాగంగా జిల్లాలోని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో తడి చెత్త, పొడి చెత్తను క్రమం తప్పకుండా సేకరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో న్యూఢిల్లీ నుండి కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ శాఖల అడిషనల్ డైరెక్టర్ డా. అమిత్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తో కలిసి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో తప్పనిసరిగా ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తను సేకరించాలని, ఆ దిశగా పంచాయితీ, మున్సిపాలిటీ అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా గ్రామాలను, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని, గ్రామంలో పారిశుధ్యంపై ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. వచ్చే వర్షాకాలం ప్రారంభానికి ముందే మురుగు కాలువలలో ఉన్న చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మి నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, డివిజనల్ పంచాయతీ అధికారులు ఉమర్ హుస్సేన్, హరి కిరణ్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్ తిరుపతి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ నేపథ్యంలో భద్రతపై డీజీపీ వీడియో కాన్ఫరెన్స్

## - పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా - సున్నిత ప్రాంతాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు

## - సోషల్ మీడియా మానిటరింగ్‌పై డీజీపీ ఆదేశాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే13(మీడియా టుడే):**

రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణపై తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ బుధవారం జిల్లా స్థాయి పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో పాటు వివిధ జిల్లాల ఎస్పీలు, కమిషనర్లు, డీఎస్పీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రార్థనా స్థలాలు, ఈద్గాలు, మసీదులు, మార్కెట్ ప్రాంతాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి, పార్కింగ్, ట్రాఫిక్ మళ్లింపులు, అత్యవసర సేవలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు, విద్వేషపూరిత పోస్టులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, సైబర్ మానిటరింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. మత పెద్దలు, శాంతి కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించి సామరస్య వాతావరణంలో పండుగ జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో 24 గంటల విధులు నిర్వహిస్తూ పశువుల అక్రమ రవాణాపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. పండుగ విధుల్లో పాల్గొనే పోలీసులు అప్రమత్తంగా ఉండి ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని డీజీపీ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

గురువారం, మే 14, 2026

# పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న ప్రభుత్వం

## - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**పెద్దపల్లి ధర్మారం, మే 13 (మీడియా టుడే ):** ధర్మారం మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన లబ్ధిదారురాలు వొడ్నాల రామక్కకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే సంకల్పంతో పనిచేస్తోందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎవరూ ఇల్లు లేక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం రూ.5 లక్షలను విడతల వారీగా లబ్ధిదారులకు అందజేస్తోందన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంటపల్లి సర్పంచ్ దూడ ప్రియాంక తిరుపతి, ఉపసర్పంచ్ కోల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ ధర్మారం మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ రూప్లా నాయక్, మాజీ ఎంపీపీ కొడారి హనుమయ్య, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కొత్త నరసింహులు, ధర్మపురి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు యశోద అజయ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంపెల్లి రాజేశం, ఆవుల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నందులాల్, వార్డు సభ్యులు, సీనియర్ నాయకుడు చింతల ప్రదీప్ రెడ్డి, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన విశ్వవిద్యాలయంలో నాక్ పై కార్యశాల

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 13 :** నగరంలోని శాతవాహన విశ్వవిద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర విద్యా వారోత్సవాల సందర్భంగా ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఒకరోజు ఆన్లైన్ కార్యాశాలను సమన్వయ అధికారి డాక్టర్ ఎస్ రమాకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొదటి వక్తగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి గౌరవ సలహాదారులుగా ఉన్న రమ కొండపల్లి విశ్వవిద్యాలయాలలో నాణ్యత ప్రమాణాల గురించి అంతర్గత వ్యవస్థాపన గురించి, కళాశాలలో నాణ్యమైన ప్రమాణాలతో నాక్ గ్రేడ్ సాధించుకోవడంలో ఏర్పాటు చేసుకోవలసిన మెలకువలు గురించి తెలియజేశారు . విద్యాలయాలు అత్యంత పటిష్టమైన సిలబస్లను తయారు చేసి నాణ్యత కొరకు పాటుపడాలని , విద్యాలయాలు తయారు చేసే మేధా సంపత్తిని విద్యార్థులు ఆకలింపు చేసుకొని వాటిని వారి భవిష్యత్తు తరాలకు ఉపయోగించుకొని అత్యుత్తమ ఉపాధి అవకాశాలు పెంచుకోవడానికి విద్యాలయాలు కావలసిన మౌలిక సదుపాయాలు విద్యా సంబంధమైన సౌకర్యాల గురించి వివరించారు. రెండవ కార్యక్రమంలో ఉస్మానియా రిటైర్డ్ ఆచార్యులు డాక్టర్ ఎం లక్ష్మీపతిరావు నాయక్ అక్రిడేషన్ కొరకు విశ్వవిద్యాలయాలు అవలంబించాల్సిన విధివిధానాలు, అధ్యాపకులు తమయొక్క పరిశోధనలను మెరుగుపరచుకోవాల్సిన అవసరాల గురించి విద్యార్థులకు ఇన్పుట్ కాకుండా అవుట్ పుట్ ఏ రకంగా లభిస్తుందో తెలుసుకోవలసిన కీలక విషయాలను, బోధనలో క్రెడిట్ యొక్క విలువలను కోకరిక్యులర్ యాక్టివిటీస్ యొక్క పాత్రను చాలా విఫలంగా ఆన్లైన్ వెబినారులో వివరించారు. ఈ కార్యాశాలలో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, ఓ ఎస్ డి టు విసి డాక్టర్ హరికాంత్, డా. జాఫర్, డాక్టర్ పద్మావతి, వివిధ విభాగాల అధిపతులతో పాటు డిగ్రీ కళాశాలల అధ్యాపకులు ప్రిన్సిపాల్ లు పాల్గొని నాక్ అక్రిడేషన్ కు సంబంధించిన అన్ని మెలకువలను పొందారు.




# ఏటూరునాగారంలో ఇంటి నంబర్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

## సర్పంచ్ కాకులమర్రి శ్రీలత ఏటూరునాగారం



**ములుగు జిల్లా(ఏటూరునాగారం మండలం) మే13(మీడియా టుడే)** ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నిరుపేద, మధ్యతరగతి ఇండ్ల యజమానులకు ఇంటి నంబర్లు కేటాయించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్థానిక సర్పంచ్ కాకులమర్రి శ్రీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ పరిధిలో గల 16 వార్డుల్లో ఇప్పటివరకు అధికారికంగా ఇంటి నెంబర్ లేని వారు నేరుగా గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు అందజేయాలని సూచించారు. 10 రోజుల్లోనే ఇంటి నంబర్ కేటాయింపుదరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు కేవలం పది రోజులలోనే వారి ఇంటి నంబర్ చేరేలా తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఒకే కుటుంబంలో ఉంటూ ఇండ్లను విభజించుకున్న వారు తమ ఇళ్లకు 'బై నంబర్లు' (సబ్-నెంబర్లు) తీసుకునే సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నట్లు ఆమె వెల్లడించారు.లంచాలు ఇవ్వద్దు.. ప్రలోభాలకు గురికావద్దుఈ సేవల కోసం ప్రజలు ఎవరికీ ఎలాంటి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదని సర్పంచ్ శ్రీలత గట్టిగా హెచ్చరించారు. కేవలం ప్రభుత్వం నిర్ణయించిన అధికారిక గ్రామ పంచాయతీ చలాన్ మాత్రమే చెల్లించి ఈ నంబర్లను పొందవచ్చని తెలిపారు. రూపాయి కూడా అదనంగా ఇవ్వకుండా, దళారుల ప్రలోభాలకు గురికాకుండా పారదర్శకంగా మీ ఇంటి నంబర్ను సొంతం చేసుకోవాలని కోరారు.అర్హులైన యజమానులు తమ సంబంధిత వార్డు నెంబర్ వివరాలతో పాటు అవసరమైన సమాచారాన్ని పంచాయతీ కార్యదర్శి (సెక్రటరీ) కి అందించి, ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తెలియజేశారు.

# కేంద్రీయ, నవోదయ విద్యాలయాలకు స్థలం కేటాయించాలి

**రాయికల్-మీడియా టుడే-మే 13:** రాయికల్ పట్టణంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రీయ విశ్వ విద్యాలయనికి భూమి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన...అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు ఉద్యేశ్యపూర్వకంగా కొందరిని మేలు చేసేందుకు కేంద్రీయ విద్యాలయానికి భూమిని కేటాయించడం లేదని అన్నారు. ఎంపీ అరవింద్ తన పార్లమెంటరీ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హాబ్ చెయ్యాలనే లక్ష్యంతో కోరుట్లకు నవోదయ, జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయించగా దానికి అనువైన స్థలం చల్గల్ అయితే అందరికి అందుబాటులో ఉంటుందని, స్థలం కూడ ఉందని ప్రతిపాదించగా రాష్ట్ర ప్రభుత్వం చేతకాక స్థలం కేటాయించడం లేదని, నీచమైన రాజకీయ కుట్రలతోని లోపాయికారి ఒప్పందాలతోని స్థానిక నాయకుల స్వలాభాకోసం పిల్లల భవిష్యత్ ను ప్రశ్నార్థకం చేసిన పరిస్థితి కనిపిస్తుందని, ఈ నెల 15 వరకు స్థలం కేటాయించక పొతే నిరాహార దీక్ష చేస్తామని అల్టిమేటం ఇచ్చిన ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రి, జగిత్యాల నాయకులు ఎలాంటి స్పందన లేదని అభివృద్ధి ముఖ్యమనే నాయకులకు నియోజకవర్గ పిల్లల్ల భవిష్యత్ ముఖ్యం కదా అని అన్నారు. కనీసం భూమి మంజూరు ఇస్తే ఈ సంవత్సరంలోనైనా తాత్కాలిక భవనంలోనైనా విద్యాలయం నడుస్తుండే, సీబీఎస్ సిలబస్ విద్యా కేంద్రీయ విద్యాలయం ద్వార విద్యార్థులకు అందకుండ కుట్ర చేసి, భూమిని కేటాయించడం లేదని అందుకు నిరసనగా జగిత్యాల జిల్లా కేంద్రంలో అంబేద్కకర్ చౌరస్తాలో ఎంపీ అరవింద్, పార్టీ ప్రజా ప్రతినిధులతో నిరాహార దీక్ష చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కల్లెడ ధర్మపురి, పుర్రె శ్రీధర్, బిజెపి పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, మండల అధ్యక్షులు ఆకుల మహేష్, పాక్స్ ఛైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి, నాయకులు బన్న సంజీవ్, రవి, కునారపు భూమేష్, రాము, సురేష్, రాము, సామల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా తవ్వారు నిర్లక్ష్యంగా వదిలేశారు



**రాయికల్-మీడియా టుడే-మే 13:** రాయికల్ పట్టణంలో చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు సంతోషం కలిగించాలి కాని ఇబ్బందులు కలిగిస్తున్నాయి. పట్టణంలో గత కొన్ని నెలలుగా చేస్తున్న అమృత్ 2.0 పనులు ఇప్పటికి ఒక కొలిక్కి రాలేదు. కొన్ని వార్డుల్లో పైపులైను కోసం తవ్విన గుంతలు నెలలు గడుస్తున్నా పూడ్చే పరిస్థితి లేదు. ఇదిలా ఉంటే బస్టాండ్ నుండి ప్రదాన రహదారి వెంబడి తవ్వి పైపు లైను వేసి నెల రోజులైన మరమ్మత్తులు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే ఇరుకైన రహదారి... అందులో రాళ్లు,గుంతలతో వార సంత రోజు నడవడమే కష్టంగా మారిందని పట్టణ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా మున్సిపల్ పాలకవర్గం స్పందించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయించి...రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# సరస్వతి మాత విగ్రహానికి భూమి పూజ




**రాయికల్-మీడియా టుడే-మే 13:** రాయికల్ మండలం ఆలూరు జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం సరస్వతి విగ్రహానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత లాల్పవుల రాజన్న, ఆలూరు, రాజానగరం, వీరపూర్ గ్రామాల సర్పంచులు నల్లాల స్వామి, భారతపు రాజేష్, దుండిగాల రామస్వామి. మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపసర్పంచ్ చల్ల మహేష్. నాయకులు కొండపల్లి రవీందర్ రావు, మెక్కొండ రాంరెడ్డి, రాజు వెంకటేష్. కడతాల లక్షినారాయణ. గురులింగు వినయ్, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో మంచిర్యాల జిల్లా విద్యార్థులకు పథకాలు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే, మే12 2026:** ఈ నెల 9,10 తేదీలలో రంగారెడ్డి జిల్లా కటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో మంచిర్యాల జిల్లా విద్యార్థులు పలు పథకాలు సాధించి తమ సత్తా చాటారు. ఆవుల అభిషేక్ రెండు గోల్డ్, ఒక సిల్వర్; లబాన్ నర్జరే - గోల్డ్;కుబిడే పుష్పలత - సిల్వర్, బ్రౌంజ్; రంగుసోహానీశ్రీ - సిల్వర్; విలూత్న , సంయుక్త చారి, శ్రీ వాస్తవ, శ్రీ రిష్వాన్ బ్రౌంజ్ మెడల్స్ సాధించారని, వీరిలో ఆవుల అభిషేక్, లబాన్ నర్జరే,కుబిడే పుష్పలత లు మే, జూన్, ఆగస్టు నెలల్లో వివిధ కేటగిరీల లో జరగబోవు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని మంచిర్యాల జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మారుపాక శ్రీలత తెలిపారు. విజేతలను మంచిర్యాల కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సుధమల్ల హరికృష్ణ మరియు తెలంగాణా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి మహిపాల్ అభినందించారు, ఈ పోటీలలో మంచిర్యాల జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ అనే సుశ్రీత,మంచిర్యాల జిల్లా కోచ్ లు ఆవుల రాజనర్సు, వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలి



**రాయికల్-మీడియా టుడే-మే 13:** వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలని ఉద్యానవన అధికారి స్వాతి అన్నారు. రాయికల్ మండలం కిష్టంపేట, ఆలూరు, వస్తాపూర్, బోర్నపల్లి గ్రామాల్లో 2022-23 సంవత్సరంలో నాటిన ఆయిల్ పామ్ తోటలలో ఉద్యాన శాఖ, లోహియా ఆయిల్ పామ్ కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం ఆయిల్ పామ్ గెలల కోత చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలని, కోతుల బెడద ఉండదు, అకాల వర్షాలకు నష్టం వాటిల్లని పంట అని...ప్రస్తుతం టన్ను గెలల ధర రూ. 23,500 గా ఉందని అన్నారు. మొక్కలు, డ్రిప్ సదుపాయంపై సబ్సిడీ కలదు. ఎకరానికి సంవత్సరానికి రూ. 4200 చొప్పున 4సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్, లోహియా కంపెనీ క్లస్టర్ అధికారి రమేష్, క్షేత్ర సిబ్బంది రాజేష్, కుమార్ డ్రిప్ కంపెనీ సిబ్బంది సురేష్, రైతులు తదితులు పాల్గొన్నారు.

# విద్యతోనే వికాసం



**రాయికల్-మీడియా టుడే-మే 13:** విద్యతోనే వికాసం అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం శ్రీరాంనగర్ గ్రామంలో 10 లక్షల నిధులతో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి... మండలంలోని ఉప్పుమడుగు కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో 38లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో విద్యార్థులు తల్లిదండ్రులను ప్రోత్సహించి విద్యార్థుల చదువుపై శ్రద్ధ పెట్టేలా ఉపాధ్యాయులు చూడాలని... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా కస్తూర్బా పాఠశాల అభివృద్ధికి నిధులు 38లక్షలు మంజూరు చేసారని అన్నారు. నేటి సమాజంలో విద్య తోనే వికాసం..నాణ్యమైన విద్య తోనే భీద మధ్యతరగతి ప్రజల జీవితాల్లో వికాసం..సామాజిక ఆర్థిక అసమానతలు విద్యతో తొలగిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, పాక్స్ చైర్మన్ రాజి రెడ్డి, సర్పంచులు తళ్లపల్లి రాధిక శ్రీరామ్, కొత్తకొండ రోజా నవీన్ గౌడ్, నాయకులు రవీందర్ రావు, కోలశ్రీనివాస్, సురేందర్ నాయక్, ఎంపీడీవో చిరంజీవి, ఎంపిఓ సుష్మా, డిఈ సత్యనారాయణ, ఉప సర్పంచ్ అల్లెపు గంగాధర్, రాజమౌళి, ముత్తన్న, శ్రీనివాస్, తిరుపతి రావు, ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103